జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం



WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండలం రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు

94402 31967



రంగారెడ్డి | శనివారం 12 సెప్టెంబర్ 2026 | సంపుటి : 17 | సంచిక : 72 | పేజీలు : 8 | వెల : 1/- | RNI NO.APTEL/2010/36516

శ్రీ పరాభవ నామ సంవత్సరం, మాసం : జ్యేష్ఠ మాసం, గ్రీష్మ ఋతువు, ఉత్తరాయణం, సూర్య చంద్రుల సమయాలు సూర్యోదయం : 5:28 , సూర్యాస్తమయం : 6:32 , చంద్రోదయం : 3:38 చంద్రాస్తమయం : 3:07 పంచాంగం, తిథి : శుద్ధ ద్వాదశి రా. 10:31 వరకు, తర్వాత త్రయోదశి, నక్షత్రం: విశాఖ రా. 8:10 వరకు, తర్వాత అనూరాధ, యోగం : సిద్ధం మ. 1:19 వరకు, తర్వాత సాధ్యం, కరణం: బవ ఉ. 9:47 వరకు, తర్వాత బాలవ రా. 10:31 వరకు, తర్వాత కౌలవ

Published From RANGAREDDY, WARANGAL, KAMMAM, NALAGONDA http://www.prajajyothinews.com Mail : prajajyothidaily@gmail.com


# భాగ్య నగరానికి క్యూర్ చట్టం






**జీహెచ్ఎంసీ-1955 స్థానంలో క్యూర్-2026**

**ఒకే నగరం, ఒకే పరిపాలన, ఒకే చట్టం నినాదంతో కొత్త చట్టం**

**ఆస్తిపన్ను విధానంలో మార్పు, హైడ్రాకు చట్టపరమైన గుర్తింపు**

**ఇకపై అనుమతిలేని నిర్మాణాలపై కఠిన చర్యలు**

**శాసనసభలో బిల్లును ప్రవేశపెట్టిన సర్కారు**

హైదరాబాద్:

మహా నగరంలో వేర్వేరు సంస్థలు, వ్యవస్థలతో అస్తవ్యస్తంగా మారిన పరిపాలనను చక్కదిద్దడమే లక్ష్యంగా.. ఒకే నగరం, ఒకే పరిపాలన, ఒకే చట్టం నినాదంతో రూపుదిద్దుకున్న క్యూర్(కోర్ అర్బన్ రీజియన్)-2026 బిల్లును ప్రభుత్వం శుక్రవారం శాసనసభలో ప్రవేశపెట్టింది. జీహెచ్ఎంసీ-1955 చట్టం స్థానంలో ప్రభుత్వం ఈ బిల్లును ప్రతిపాదించింది. ఓఆర్ఆర్ లోపల ఉన్న జీహెచ్ఎంసీ, ఎంఎంసీ, సీఎంసీలకు ఇది వర్తిస్తుంది. ఐదు భాగాలు, 43 చాప్టర్లు, 319 సెక్షన్లు, 9 షెడ్యూళ్లు ఉన్నాయి. ముఖ్యమంత్రి ఛైర్మన్‌గా క్యూర్ పరిధికి అత్యున్నత పరిపాలన మండలి, పురపాలకశాఖ ముఖ్య కార్యదర్శి ఛైర్మన్‌గా కార్యనిర్వాహక కమిటీ, మరో పది రకాల కమిటీలు ఉంటాయి. జీహెచ్ఎంసీ చట్టంలో మాదిరి పరిపాలనలో నగరపాలక సంస్థనే పరిమితం చేయకుండా.. హైడ్రా, జలమండలి, పోలీసు వంటి ఇతర శాఖలను ఇందులో భాగస్వామ్యం చేసింది.

## మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేయాలని



**తగ్గించిన వేతలానని వెంటనే పెంచి ఇవ్వాలి**

**తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ కార్మిక సంఘాల జేఏసీ నాయకులు**

**రాష్ట్రంలోని మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మంత్రి శ్రీధర్ బాబు, సిపిఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావుకు జేఏసీ నాయకులు వినతి**

## వినాయక నిమజ్జనానికి బోయిన్ చెరువు సిద్ధం

**14 నుంచి 24 వరకు నిమజ్జనాలు..**

**భద్రత, విద్యుత్, పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి**

**వినాయక నిమజ్జనాల కోసం హస్మత్‌పేట్ బోయిన్ చెరువు వద్ద కొనసాగుతున్న ఏర్పాట్లు.**

**నిమజ్జన ప్రాంతంలో ఏర్పాటు చేసిన హైమాస్ట్ లైట్లు, ఇతర సౌకర్యాలు.**

**వినాయక విగ్రహాల నిమజ్జనానికి సిద్ధం చేస్తున్న బోయిన్ చెరువు,కొలనును శుభ్రం**



## భూముల రీ సర్వేకు అందరూ సహకరించాలి

**చిట్టిఘనాపూర్ గ్రామ ప్రజలతో ప్రత్యేక సమీక్ష**

**భూ భారతి భూ సర్వేతో శాశ్వత పరిష్కారం**

**జిల్లా అదనపు కలెక్టర్ వెంకటాచారి**

**జిల్లా సర్వే అధికారి మధుసూదన్**



**తాండూరు సెప్టెంబర్ 11 ప్రజా జ్యోతి :-** వికారాబాద్ జిల్లా తాండూరు మండలం చిట్టి ఘనాపూర్ గ్రామంలో రైతులతో ప్రత్యేక సమీక్ష సమావేశాన్ని గ్రామ సర్పంచ్ పటేల్ విజయ్ కుమార్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ వెంకటాచారి, జిల్లా సర్వే అధికారి మధుసూదన్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నో తరాలుగా భూ సమస్యలతో ఇబ్బందులు పడుతున్న రైతులు, ప్రజలకు భూముల రీ సర్వే తో శాశ్వత పరిష్కారం కానున్నాయని చెప్పారు. గ్రామంలో మొత్తం 816 ఎకరాల విస్తీర్ణం భూమి ఉండగా అందులో 98 సర్వే నంబర్లు ఉన్నట్లు గుర్తించామని చెప్పారు. సర్వే నెంబరు వారిగా గుర్తించి హద్దులు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ రీ సర్వే చేయడంతో భూ తగాదాలకు చెక్ పెట్టడంతోపాటు శాశ్విత పరిష్కారం లభిస్తుందని స్పష్టం చేశారు.

# గ్రామస్థాయి నుంచి పార్టీని మరింత బలోపేతం చేయాలి

**కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి**

**కాంగ్రెస్ పార్టీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు చల్ల నరసింహారెడ్డి, ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్**

**శంషాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహేందర్ ముదిరాజ్ ను నియమిస్తూ నియామక పత్రాన్ని అందజేసిన జిల్లా అధ్యక్షుడు చల్ల నరసింహారెడ్డి,ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్**

**రాజేంద్రనగర్, సెప్టెంబర్ 11 (ప్రజా జ్యోతి)** గ్రామస్థాయి నుంచి పార్టీని మరింత బలోపేతం చేయాలని కాంగ్రెస్ పార్టీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు చల్ల నరసింహారెడ్డి,రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పిలుపునిచ్చారు. రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం కాంగ్రెస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షుడిగా గండిగూడ గ్రామానికి చెందిన చిలకమర్రి మహేందర్ ముదిరాజ్ ను నియమిస్తూ రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చల్ల నరసింహారెడ్డి, రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ శుక్రవారం రాజేంద్రనగర్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియామక పత్రాన్ని అందజేశారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను గ్రామాలలో గడప గడపకు తీసుకెళ్లి ప్రజలను చైతన్యం చేయాలన్నారు. అదేవిధంగా అర్హులైన ప్రతి ఒక్క లబ్ధిదారునికి సంక్షేమ పథకాలు అందే విధంగా కృషి చేయాలన్నారు.

ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు మహేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ శంషాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా నన్ను నియమించినందుకు పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చల్ల నరసింహారెడ్డి లకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతున్నాను అన్నారు. కాంగ్రెస్ పార్టీ నాపై ఉంచిన నమ్మకాన్ని అప్పగించిన బాధ్యతను గౌరవంగా సేకరిస్తూ, శంషాబాద్ మండలంలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయడానికి కార్యకర్తలు అందరిని



కలుపుకొని పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లి అహర్నిశలు కృషి చేస్తానన్నారు. మండలంలో ఎంపీటీసీ, జడ్పిటిసి ఎన్నికలు ఎప్పుడు జరిగినా ప్రతి ఒక్కరిని సమయత్వం చేస్తూ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేస్తానన్నారు.

# అసెంబ్లీ ముట్టడి నేపథ్యంలో ముందస్తు అరెస్టు

**అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరు**

**జటావత్ పరశురాం నాయక్**



**కొత్తూరు సెప్టెంబర్ 11(ప్రజా జ్యోతి)** అసెంబ్లీ ముట్టడి కార్యక్రమం నేపథ్యంలో ఎల్‌హెచ్‌పీఎస్ (హ్యూహా) యువజన విభాగం షాద్‌నగర్ ప్రధాన కార్యదర్శి జటావత్ పరశురాం నాయక్‌ను నందిగామ పోలీసులు శుక్రవారం ముందస్తుగా అరెస్టు చేశారు. నందిగామ మండలం తాటిగడ్డ తండాలోని ఆయన నివాసం నుంచి పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా జటావత్ పరశురాం నాయక్ మాట్లాడుతూ.. "ముందస్తు అరెస్టులతో ఉద్యమాలను అణచివేయలేరు. ప్రజల హక్కుల కోసం మా పోరాటం కొనసాగుతూనే ఉంటుంది. అరెస్టులు, నిర్బంధాలు ఉద్యమాన్ని మరింత బలోపేతం చేస్తాయి అని అన్నారు.

# ప్లాస్టర్ ఆఫ్ పారిస్ (పి ఓ పి) వద్దు- మట్టెవిగ్రహాలే ముద్దు

**ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఉప్పల్ ఎకో క్లబ్ ప్రిన్సిపాల్ డీఆర్ కె విజయ కుమార్**

**ఉప్పల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పర్యావరణ రహిత వినాయక విగ్రహాల ప్రదర్శన**

**ఉప్పల్,సెప్టెంబర్ 11,ప్రజా జ్యోతి** : పర్యావరణ పరిరక్షణపై ప్రజల్లో,ముఖ్యంగా విద్యార్థుల్లో అవగాహన కల్పించే లక్ష్యంతో ఉప్పల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో కళాశాల ఈకో క్లబ్ ఆధ్వర్యంలో పర్యావరణహిత మట్టి విగ్రహాల తయారీ ప్రదర్శన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని మట్టితో వివిధ ఆకృతుల్లో విగ్రహాలను తయారు చేసి ప్రదర్శించారు. పర్యావరణ పరిరక్షణకు సంబంధించిన సందేశాలతో రూపొందించిన పోస్టర్లను కూడా ప్రదర్శించారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ కె.విజయ్ కుమార్ మాట్లాడుతూ,ప్లాస్టర్ ఆఫ్ పారిస్ ( పిఓపి )తో తయారు చేసిన విగ్రహాలు పర్యావరణాని కి తీవ్ర నష్టం కలిగిస్తాయని అన్నారు. పిఓపి విగ్రహాలు నీటిలో సులభంగా కరగకపోవడంతో పాటు, వాటికి ఉపయోగించే రసాయన రంగులు నీటిని కలుషితం చేసి జలచరాలకు హాని కలిగిస్తాయని తెలిపారు. నీటి కాలుష్యం వల్ల పర్యావరణ సమతుల్యత దెబ్బతినడంతో పాటు ప్రజల ఆరోగ్యంపై కూడా ప్రతికూల ప్రభావం పడుతుందని పేర్కొన్నారు.అందువల్ల ప్రతి ఒక్కరూ మట్టితో తయారు చేసిన పర్యావరణహిత విగ్రహాలను వినియోగించి, నిమజ్జనం అనంతరం తిరిగి మట్టిలో



కలిసిపోయే విధంగా సహజ పదార్థాలతో విగ్రహాల ను తయారు చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. పర్యావరణాన్ని కాపాడటం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని,విద్యార్థులు ఈసందేశాన్ని తమ కుటుంబాలు సమాజం లోకి తీసుకెళ్లాలని సూచించారు.ఈకో క్లబ్ కన్వీనర్ డాక్టర్ గీత మాట్లాడుతూ పర్యావరణ హిత విగ్రహాల తయారీపై విద్యార్థుల్లో మంచి స్పందన లభించిందని తెలిపారు. విద్యార్థులు స్వయంగా మట్టి విగ్రహాలను తయారు చేయడం తో పాటు పర్యావరణ పరిరక్షణకు సంబంధించిన అనేక పోస్టర్లను రూపొందించి ప్రదర్శించారని చెప్పారు. ఇటువంటి కార్యక్రమాలు విద్యార్థుల్లోని సృజనాత్మకతను వెలికితీయడంతో పాటు పర్యావరణంపై బాధ్యతా యుతమైన ఆలోచనా విధానాన్ని పెంపొందిస్తాయని అన్నారు.విద్యార్థులు మట్టి, కూరగాయలు, ఇతర సహజ పదార్థాలతో పర్యావరణహిత విగ్రహాలను



తయారు చేయడం ద్వారా ప్రకృతిని పరిరక్షించ వచ్చని ఆమె వివరించారు. విద్యార్థులు ఈ సందేశాన్ని తమ కుటుంబ సభ్యులతో పాటు చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలకు కూడా చేరవేసి, పర్యావరణహిత వినాయక చవితి వేడుకలకు ప్రోత్సాహం కల్పించాలని కోరారు.ఈ కార్యక్రమానికి న్యాయ నిర్ణేతలుగా డాక్టర్ జి. తిరుపతయ్య, డాక్టర్ యమునారాణి, అరుణ పాల్గొన్నారు. మట్టి విగ్రహాల తయారీ పర్యావరణహిత సందేశాలతో రూపొందించిన పోస్టర్లను పరిశీలించి విద్యార్థులకు మార్కులు కేటాయించారు. అనంతరం ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేశారు.ఈ కార్యక్రమం లో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ సి.ఎస్.సత్యనారాయణ అధ్యాపకులు, ఈకో క్లబ్ సభ్యులు విద్యార్థులు పాల్గొన్నారు.

# మట్టి వినాయకుల పంపిణీ చేసిన హోప్ ఫౌండేషన్ పౌండేషన్ చైర్మన్ కొండ విజయ్ కుమార్



**శేరిలింగంపల్లి,సెప్టెంబర్ 11 (ప్రజాజ్యోతి):** హోప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మట్టి వినాయకుల పంపిణీ కార్యక్రమం చందానగర్ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయం లో జరిగింది. పర్యావరణ పరిరక్షణ విషయంలో ప్రతి ఓక్కరి భాద్యత ఏంతో అవసరమని హోప్ ఫౌండేషన్ చైర్మన్ కొండ విజయ్ కుమార్ పేర్కొన్నారు. శేరిలింగంపల్లి ప్రాంతానికి చెందిన ఆర్యవైశ్యులు మట్టి వినాయకుడిని పంపీణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మహాసభ శేరిలింగంపల్లి అద్యక్షుడు ప్రభాకర్, కార్యదర్శి పోలా కోటేశ్వర్ రావు, గుప్తా రియాల్టీ ఆధినేత శ్రీనివాస్ గుప్తా, మారం వేంకటేశ్వర్లు గుప్తా, అర్ధం లక్ష్మయ్య, బీయస్ లింగం, సిల్వర్ రేఖ, యంయన్ బాబు, ప్రదీ్ప, శ్రీకాంత్ , నర్సింహ్మా, నాగ మల్లేశ్, సుధాకర్ , రమేశ్, ఉషారాణి, జితమన్యు, రవి కిరణ్ తో పాటు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కేటీఆర్ చేతుల మీదుగా సీడ్ గణపతి పంపిణీ ప్రారంభం

**చిర్రా రవీందర్ యాదవ్ ఆధ్వర్యంలో 5,000 పర్యావరణహిత గణపతి విగ్రహాల పంపిణీకి శ్రీకారం**

**పర్యావరణం పట్ల అవగాహనా కల్పించడం అనేది మంచి నిర్ణయం**

**చిర్రా రవీందర్ యాదవ్ పై కేటీఆర్ ప్రశంసలు**

**శేరిలింగంపల్లి,సెప్టెంబర్ 11(ప్రజాజ్యోతి):** పర్యావరణ పరిరక్షణపై ప్రజల్లో అవగాహన పెంచడంతో పాటు వినాయక చవితి వేడుకలను ప్రకృతి హితంగా నిర్వహించాలనే లక్ష్యంతో చిర్రా రవీందర్ యాదవ్ ఆధ్వర్యంలో చేపట్టిన సీడ్ గణపతి విగ్రహాల పంపిణీని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేతుల మీదుగా ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు.పర్యావరణానికి హాని కలిగించని విధంగా రూపొందించిన సీడ్ గణపతి విగ్రహాలను ప్రజలకు అందించనున్నట్లు తెలిపారు. పర్యావరణం పట్ల అవగాహనా కల్పించడం అనేది మంచి నిర్ణయం అని కేటీఆర్ కొనియాడారు.ఈ కార్యక్రమం నిర్వహిస్తున్న ఉద్యమ నాయకులు చిర్రా రవీందర్ యాదవ్ పై కేటీఆర్ ప్రశంసలు కురిపించారు. అనంతరం ఈ సందర్భంగా చిర్రా రవీందర్ యాదవ్ మాట్లాడుతూ....వినాయక చవితి సందర్భంగా భక్తి భావంతో పాటు పర్యావరణ పరిరక్షణ బాధ్యతను కూడా ప్రతి ఒక్కరూ గుర్తించాలనే ఉద్దేశంతో సీడ్ గణపతి కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. మొత్తం 5,000 సీడ్ గణపతి విగ్రహాలను ప్రజలకు పంపిణీ చేసేందుకు సిద్ధం చేసినట్లు వెల్లడించారు.పూజ అనంతరం విగ్రహాలను నిమజ్జనం చేసినప్పుడు అందులోని విత్తనాలు మొలకెత్తి మొక్కలుగా ఎదిగేలా వీటిని రూపొందించినట్లు తెలిపారు.సాంప్రదాయ పద్ధతులను కొనసాగిస్తూనే పర్యావరణానికి హాని కలగకుండా పండుగలను నిర్వహించాల్సిన అవసరం ఉందని రవీందర్ యాదవ్ పేర్కొన్నారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్, రసాయన రంగులు వంటి వాటితో తయారయ్యే విగ్రహాల వల్ల నీటి వనరులు కలుషితమయ్యే ప్రమాదం ఉందని, అందుకు ప్రత్యామ్నాయంగా మట్టి,సహజ పదార్థాలతో రూపొందించిన సీడ్ గణపతులను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతి ఇంటికి ఒక సీడ్ గణపతి చేరేలా కార్యక్రమాన్ని విస్తృతంగా నిర్వహించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. కేవలం విగ్రహాల పంపిణీకి పరిమితం కాకుండా.. పర్యావరణ పరిరక్షణ,మొక్కల పెంపకం, స్వచ్ఛమైన నీటి వనరుల పరిరక్షణపై ప్రజల్లో అవగాహన కల్పించడమే కార్యక్రమం ప్రధాన ఉద్దేశమన్నారు.కేటీఆర్ చేతుల మీదుగా కార్యక్రమం ప్రారంభం కావడం తమకు ఎంతో ప్రోత్సాహాన్ని ఇచ్చిందని చిర్రా రవీందర్ యాదవ్ తెలిపారు.యువత, విద్యార్థులు, మహిళలు, స్థానిక



ప్రజలు పెద్ద సంఖ్యలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.ప్రతి కుటుంబం సీడ్ గణపతిని స్వీకరించి పూజ అనంతరం దాని ద్వారా ఒక మొక్కను పెంచితే పర్యావరణ పరిరక్షణకు అది గొప్ప తోడ్పాటుగా నిలుస్తుందని అన్నారు. భక్తితో గణపతిని పూజిద్దాం.. బాధ్యతతో ప్రకృతిని కాపాడుదాం అనే సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడమే తమ లక్ష్యమని నిర్వాహకులు తెలిపారు.వినాయక చవితి వేడుకలను పర్యావరణహితంగా నిర్వహించే దిశగా ఈ కార్యక్రమం ప్రజల్లో స్ఫూర్తిని కలిగిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

# ఉప్పల్ భగయత్ కాలభైరవ ఆలయంలో జేష్ఠ మాస అమావాస్య విశేష పూజలు

**ప్రత్యేక పూజలు నిర్వహించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**





**ఉప్పల్,సెప్టెంబర్ 11,ప్రజా జ్యోతి** :ఉప్పల్ బాగాయత్ లో స్వయంభుగా వెలసిన గల కాల భైరవ స్వామి దేవాలయం లో అధిక జ్యేష్ట మాస అమావాస్య సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి .ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ఆ కాల భైరవ స్వామి ఆశీస్సులతో అందరూ సంతోషంగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఆలయ కమిటీ చైర్మన్ పూజల ప్రభాకర్ ఎమ్మెల్యే ను శాలువాతో సన్మానించి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు

# అంజయ్య నగర్‌లో వ్యక్తి దారుణ హత్య



**శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 11 (ప్రజాజ్యోతి):** రాయదుర్గం పోలీస్‌స్టేషన్ పరిధిలోని అంజయ్య నగర్‌లో దారుణ హత్య చోటుచేసుకుంది. స్థానికంగా ఉన్న హరిహర మెన్ హాస్టల్‌లో వంట మనిషిగా పనిచేస్తున్న శశిధర్ అనే వ్యక్తిని అదే హాస్టల్‌లో పనిచేస్తున్న ప్రమోద్ కత్తితో పొడిచి హత్య చేశాడు.సమాచారం అందుకున్న వెంటనే సంఘటనా స్థలానికి చేరుకున్న రాయదుర్గం పోలీసులు మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. హత్యకు గల కారణాలు, నిందితుడి చర్యకు దారితీసిన పరిస్థితులపై పోలీసులు ఆరా తీస్తున్నారు. ఇద్దరు ఒరిస్సా కు చెందిన వారు చనిపోయిన వ్యక్తి వయస్సు 43 ఏళ్లుగా పోలీసులు గుర్తించారు.

# పర్యావరణాన్ని కాపాడడంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలి

**ప్రతి ఒక్కరూ మట్టి గణపతులనే ప్రతిష్టించాలి**

**సినీ యాక్టర్ జయలక్ష్మి**

**ప్రజలు వినాయక చవితి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో ప్రశాంతంగా జరుపుకోవాలి**

**నార్సింగి సర్కిల్ డిప్యూటీ కమిషనర్ లక్ష్మారెడ్డి**

**నార్సింగి సర్కిల్ కార్యాలయంలో మట్టి గణపతిని సినీ యాక్టర్ జయలక్ష్మికి పంపిణీ చేసిన డిప్యూటీ కమిషనర్ లక్ష్మారెడ్డి**

**రాజేంద్రనగర్, సెప్టెంబర్ 11 (ప్రజా జ్యోతి)** పర్యావరణాన్ని కాపాడడంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని సినీ యాక్టర్ జయలక్ష్మి పిలుపునిచ్చారు. సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ నార్సింగి సర్కిల్ కార్యాలయంలో పర్యావరణ రహితమైన మట్టి వినాయక విగ్రహాలను శుక్రవారం సర్కిల్ కార్యాలయంలో సినీ యాక్టర్ జయలక్ష్మి కి నార్సింగ్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ లక్ష్మారెడ్డి మట్టి గణపతిని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సినీ యాక్టర్ జయలక్ష్మి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు మట్టి గణపతులనే ప్రతిష్టించి గణపతి ఉత్సవాలను జరుపుకోవాలని అన్నారు. పర్యావరణాన్ని పరిరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు.ఈ సందర్భంగా డిప్యూటీ కమిషనర్ లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ప్రజలు వినాయక చవితి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో,



ప్రశాంతంగా, పర్యావరణహితంగా నిర్వహించాలని సూచించారు. ఆసక్తి గల భక్తులు ఎవరైనా ఉంటే సర్కిల్ కార్యాలయంలో అందుబాటులో ఉంచిన ఇట్టి మట్టి విగ్రహాల కోసం సంప్రదించాలని కోరారు. ప్రతి ఒక్కరు మట్టి గణపతులనే ప్రతిష్టించి పర్యావరణాన్ని కాపాడడంలో భాగస్వాములు కావాలన్నారు.ఈ కార్యక్రమంలో నార్సింగి సర్కిల్ సానిటరీ ఇన్స్పెక్టర్ లచ్చిరాం, మున్సిపల్ మున్సిపల్ అధికారులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల్ భగాయత్‌లో ఆర్యవైశ్య ఆత్మగౌరవ భవన సముదాయానికి భూమిపూజ

**కార్యక్రమ ఏర్పాట్లను పర్యవేక్షించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**

**ఉప్పల్,సెప్టెంబర్ 11,ప్రజా జ్యోతి** తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభకు రాష్ట్ర ప్రభుత్వం ఉప్పల్ భగాయత్‌లో కేటాయించిన స్థలంలో ఆర్యవైశ్య ఆత్మగౌరవ భవన సముదాయ నిర్మాణానికి భూమిపూజ మహోత్సవం ఈ నెల 13వ తేదీ ఆదివారం అంగరంగ వైభవంగా నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు అమరవాది లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో ఉదయం 8.00 గంటలకు భూమిపూజ కార్యక్రమం, అనంతరం శ్రీనివాస కళ్యాణం ఘనంగా నిర్వహించనున్నారు. ఉదయం 10.30 గంటలకు ఆర్యవైశ్య ఆత్మీయ సమ్మేళనం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి హాజరు కానున్నారు. అలాగే పలువురు రాష్ట్ర మంత్రులు, ఆర్యవైశ్య ప్రముఖులు, ప్రజాప్రతినిధులు, రాజకీయ ప్రముఖులు ఆర్య వైశ్య సంఘాల నాయకులు పాల్గొననున్నారు. ఈ సందర్భం గా కార్యక్రమ ఏర్పాట్లను ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పరిశీలించారు. భూమిపూజ, శ్రీనివాస కళ్యాణం, ఆర్యవైశ్య ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలని నిర్వాహకులకు సూచించారు. ఆర్యవైశ్య సమాజాని కి ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచే ఈ భవన సముదాయం నిర్మాణం ప్రారంభోత్సవం చారిత్రాత్మక కార్యక్రమంగా నిలవనుందని నిర్వాహకులు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఆర్యవైశ్యులు, సంఘాల ప్రతినిధులు, ప్రముఖులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమం లో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





# స్పీకర్‌పై అనుచిత వ్యాఖ్యలకు చర్యలు తీసుకోవాలి

**దళిత బహుజన సంఘాల ఐక్యవేదిక డిమాండ్**

**అబ్దుల్లాపూర్ మెట్టు సెప్టెంబరు 11 (ప్రజాజ్యోతి):** శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్‌ను ఉద్దేశించి అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎమ్మెల్సీ తాతా మధుపై తగిన చర్యలు తీసుకోవాలని దళిత బహుజన సంఘాల ఐక్యవేదిక నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం హయత్‌నగర్ మండల కేంద్రంలో ఐక్యవేదిక ఆధ్వర్యంలో రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. అసెంబ్లీ గేటు బయట జరిగిన ఘటనకు స్పీకర్‌కు ప్రత్యక్ష సంబంధం లేకపోయినా ఆయనను ఉద్దేశించి అభ్యంతరకర వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు. అత్యున్నత రాజ్యాంగ పదవిలో ఉన్న స్పీకర్ గౌరవాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. దళిత సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి అత్యున్నత పదవిలో ఉండటాన్ని దృష్టిలో ఉంచుకుని ఇలాంటి వ్యాఖ్యలు చేయడం దళితుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా ఉందని పేర్కొన్నారు. తాతా మధుపై తగిన చర్యలు తీసుకోవడంతోపాటు భవిష్యత్తులో ఇలాంటి వ్యాఖ్యలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. సమావేశంలో తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వెలమకంటి దయాకర్, దళిత నాయకుడు పారంద స్వామి, ఎంఈఎఫ్ నాయకుడు ఎర్ర రవీందర్, ఎమ్మార్పీఎస్ నాయకుడు బి. సుధాకర్ మాదిగ, కేవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు నల్లారి భాస్కర్, జెనిగే రమేష్, ఇరిగి రమేష్, నోముల సతీష్ యాదవ్, వాసు యాదవ్, పి. జగదీష్, కె. ఆదం తదితరులు పాల్గొన్నారు.



# మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేయాలని

**తగ్గించిన వేతలానని వెంటనే పెంచి ఇవ్వాలి**

**తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ కార్మిక సంఘాల జేఏసీ నాయకులు**

**రాష్ట్రంలోని మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మంత్రి శ్రీధర్ బాబు, సిపిఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావుకు జేఏసీ నాయకులు వినతి**

**రాజేంద్రనగర్, సెప్టెంబర్ 11 (ప్రజా జ్యోతి)** మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేయాలని,తగ్గించిన వేతలానని వెంటనే పెంచి ఇవ్వాలని తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ కార్మిక సంఘాల జేఏసీ నాయకులు డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ కార్మిక సంఘాల జేఏసీ నాయకులు తెలంగాణ మున్సిపల్ సంఘం ఎఐటియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి, మున్సిపల్ సంఘం సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు పాలడుగు సుధాకర్, టియుసిఐ రాష్ట్ర అధ్యక్షులు సూర్యం, ఐఎఫ్టియు రాష్ట్ర కార్యదర్శి శివబాబులు శుక్రవారం హైదరాబాద్ లోని మినిస్టర్ క్వార్టర్స్ లో రాష్ట్ర మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబును కలసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.

ఈ సందర్భంగా జేఏసీ నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగులకు పెండింగ్ లో ఉన్న రెండవ పిఆర్సి, ఆరు డీఏలు అమలు కోసం ప్రభుత్వ ఉద్యోగులు ఆందోళన నిర్వహిస్తున్నారు. రాష్ట్రంలోని మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేయాలని కార్మికులు ఉద్యమిస్తున్నారు. పర్మినెంట్ చేసేంతవరకు కనీస వేతనాలు రూ.26 వేలు అమలుకై పోరాటాలు నిర్వహిస్తుంటే వేతనాలు పెంచకపోను. రాష్ట్ర ప్రభుత్వం మున్సిపల్ కార్పొరేషన్, మున్సిపాలిటీలలో పనిచేస్తున్న కంప్యూటర్ ఆపరేటర్, వర్క్ ఇన్స్పెక్టర్, ఎలక్ట్రిషన్ లైన్మెన్, డ్రైవర్, వాటర్ మెన్, బిల్ కలెక్టర్, సానిటరీ జవాన్, సానిటరీ ఇన్స్పెక్టర్, ఎన్ఎంఆర్, కార్మికులకు చెల్లిస్తున్న వేతనాలు తగ్గించి ఇవ్వాలని ఆదేశాలు ఇవ్వడం జరిగింది ఇది చట్టా వ్యతిరేకమైన చర్య అన్నారు. రాష్ట్రంలో మున్సిపల్ కార్పొరేషన్, మున్సిపాలిటీలలో తేదీ: 12/07/2026 రోజు ఫైనాన్స్ డిపార్ట్మెంట్ జీ.ఓ.ఆర్టి.నెంబర్.1181ని కార్మికులకు ప్రస్తుతం చెల్లిస్తున్న వేతనాలు తగ్గిస్తూ మున్సిపల్ కమిషనర్లకు ఆదేశాలు పంపించినారు. దీని ప్రకారం జీతాలు తగ్గించారు.



రాష్ట్ర ప్రభుత్వం పంపిన ఆదేశాలు కార్మికులకు నష్టదాయకమైనది. ఈ ఆదేశాలను ఉపసంహరించుకొని క్యాటగిరిల వైజ్ గా కార్మికులకు యధావిధిగా వేతనాలను అమలు చేయాలని అన్నారు. జిహెచ్ఎంసి లో వీలినమైన 27 మున్సిపాలిటీలలో పనిచేస్తున్న కార్మికులకు జిహెచ్ఎంసి వేతనాలు అమలు చేయడం లేదు. మున్సిపాలిటీలలో చెల్లిస్తున్న వేతనాలు చెల్లించడం సరైనది కాదు అన్నారు. జిహెచ్ఎంసి లో వీలినమైన కార్మికులందరికీ జిహెచ్ఎంసి వేతనాలు చెల్లించాలని కోరారు. మున్సిపల్ కార్మికుల సమస్యలను త్వరలో పరిష్కరిస్తామని ముఖ్యమంత్రితో చర్చిస్తామని మంత్రి శ్రీధర్ బాబు హామీ ఇచ్చినట్లు తెలియజేశారు. సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ని పార్టీ రాష్ట్ర కార్యాలయంలో జేఏసీ ఆధ్వర్యంలో కార్మికుల సమస్యలను ప్రభుత్వం మీద ఒత్తిడి తీసుకువచ్చి పరిష్కారం అయ్యే విధంగా చొరవ చూపాలని వినతి పత్రం ఇవ్వడం జరిగింది. త్వరలో రాష్ట్ర ప్రభుత్వం కార్మిక సంఘాలతో మాట్లాడి చర్చించే విధంగా తగిన చొరవ చూపుతానని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో తెలంగాణ మున్సిపల్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మద్దిలేటి, టియుసిఐ రాష్ట్ర నాయకులు కిరణ్, నర్రా గిరి తదితరులు పాల్గొన్నారు.

# కార్మికులకు ఎల్లప్పుడూ అండగా ఉంటా

**నిర్మాణ రంగ కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా: ముద్దం నర్సింహా యాదవ్**

**బోయిన్‌పల్లి, సెప్టెంబర్ 11 (ప్రజా జ్యోతి):** తెలంగాణ భవన మరియు ఇతర నిర్మాణ రంగాల కార్మికుల ట్రేడ్ యూనియన్ కార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఓల్డ్ బోయిన్‌పల్లి మాజీ కార్పొరేటర్ ముద్దం నర్సింహా యాదవ్ పాల్గొని కార్మికులకు ట్రేడ్ యూనియన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిర్మాణ రంగ కార్మికుల సంక్షేమం కోసం ఎల్లప్పుడూ అండగా ఉంటానని హామీ ఇచ్చారు. కార్మికుల సమస్యలను తన దృష్టికి తీసుకువస్తే సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. అలాగే యూనియన్ కార్యాలయ ఏర్పాటుకు అవసరమైన స్థలాన్ని కేటాయించేందుకు తన వంతు కృషి చేస్తానని తెలిపారు. కార్మికుల హక్కులు, సంక్షేమం కోసం యూనియన్‌తో కలిసి పనిచేస్తానని పేర్కొన్నారు. కార్యక్రమంలో చైర్మన్ నర్సింహులు, ప్రెసిడెంట్ వెంకటేశ్వర్ రావు, జనరల్ సెక్రటరీ బాబూరావు, మాధవ్, యూనియన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# 1 కేజీ గంజాయి పట్టివేత ఎక్సైజ్ సీఐ రమేష్

**శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 11(ప్రజాజ్యోతి):** కూకట్పల్లి ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో అంజయ్య నగర్ లో గంజాయి అమ్మకాలు జరుగుతున్నాయని సమాచారం మేరకు ఎస్టిఎఫ్ ఏ టీం సీఐ రమేష్ సిబ్బంది కలిసి తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో కుదినేత సోని అనే మహిళ వద్ద ఒక కేజీ గంజాయిని గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. ఆమెపై కేసు నమోదు చేశారు. గంజాయి పట్టుకున్న కేసులో సీఐతోపాటు ఎస్సై మధు, హెడ్ కానిస్టేబుల్ సంతోష్ ప్రసాద్, కానిస్టేబుళ్లు రవి, రాహుల్, రాజేశ్వరి, ఖలీద్ ఉన్నారు. నిందితురాలని, గంజాయిని కూకట్పల్లి ఎక్సైజ్ స్టేషన్లో అప్పగించినట్లు సిఐ రమేష్ తెలిపారు.



# శంషాబాద్ లో 5 రూపాయల భోజనం ఏర్పాటు చేయాలని మంత్రి శ్రీధర్ బాబుకు ఏఐటీయూసీ నాయకులు వినతి

**రాజేంద్రనగర్, సెప్టెంబర్ 11 (ప్రజా జ్యోతి)** గ్రేటర్ హైదరాబాద్ శంషాబాద్ సర్కిల్ పరిధిలోని శంషాబాద్ బస్టాండ్ వద్ద 5 రూపాయల భోజనం (ఇందిరమ్మ క్యాంటీన్) ఏర్పాటు చేయాలని కోరుతూ రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు మినిస్టర్ క్వార్టర్స్ లో ఏఐటీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు వనంపల్లి జైపాల్ రెడ్డి, సీపీఐ శంషాబాద్ మండల కార్యదర్శి నర్రా గిరి మంత్రిని కలిసి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుండి వేలాది మంది వలస కార్మికులు జీవనోపాధి కోసం శంషాబాద్ లో నివసిస్తున్నారని, లేబర్ అడ్డాల వద్ద పనులు దొరకక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. అందువల్ల వారి కోసం బస్టాండ్ వద్ద ఇందిరమ్మ క్యాంటీన్ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై సానుకూలంగా స్పందించిన మంత్రి శ్రీధర్ బాబు.. తప్పకుండా శంషాబాద్ లో 5 రూపాయల భోజన పథకాన్ని ఏర్పాటు చేసేలా చూస్తానని హామీ ఇచ్చారని వారు తెలిపారు.



# పొలాల అమావాస్య సందర్భంగా ఘనంగా అన్నదానం

**. అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించిన జంపన ప్రతాప్**



**బోయిన్‌పల్లి, సెప్టెంబర్ 11 (ప్రజా జ్యోతి):** పొలాల అమావాస్యను పురస్కరించుకుని న్యూ బోయిన్‌పల్లి బాపూజీనగర్‌లోని శ్రీ దేవి నల్లపోచమ్మ ఆలయం, జయనగర్ చౌరస్తాలోని శ్రీ దేవి నల్లపోచమ్మ ఆలయం, చిన్నతోకట్టలోని కట్టమైసమ్మ ఆలయాల వద్ద శుక్రవారం ఆలయ కమిటీల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్ ముఖ్య అతిథిగా హాజరై అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి భక్తులతో కలిసి అన్నప్రసాదాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా హ్యూమన్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు ప్రకాష్ బాంటియ, ఆలయ కమిటీ సభ్యులు ప్రేమ్ ముదిరాజ్, అజిత్ కళ్యాణ్, పుట్టి నర్సింహ, శ్రీకాంత్, రామారావు, నరేందర్, కృష్ణ, మారుతీ గౌడ్, మోని, కట్టమైసమ్మ ఆలయ కమిటీ సభ్యులు క్రాంతి, విట్టల్ రావు, సాయి, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. జయనగర్ చౌరస్తా నల్లపోచమ్మ ఆలయ కమిటీ సభ్యులు శ్రీనివాస్ గౌడ్, నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

# వన మహోత్సవంలో మొక్కల పంపిణీ

**. మొక్కలు నాటి.. పర్యావరణాన్ని కాపాడాలి: ముద్దం నర్సింహా యాదవ్**



**బోయిన్‌పల్లి, సెప్టెంబర్ 11 (ప్రజా జ్యోతి):** తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తున్న వన మహోత్సవం 2026--27 కార్యక్రమంలో భాగంగా హెచ్ఏఎల్ పార్క్ వద్ద మొక్కల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఓల్డ్ బోయిన్‌పల్లి మాజీ కార్పొరేటర్ ముద్దం నర్సింహా యాదవ్ పాల్గొని కాలనీవాసులు, విద్యార్థులకు మొక్కలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి, వాటిని బాధ్యతగా సంరక్షించాలని కోరారు. పచ్చదనం పెంపొందించడం ద్వారా పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో యూబీడీ సూపర్వైజర్ గణేష్, రాంబాబు, కాలనీవాసులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్స్ ను సివిల్ సప్లై కార్యాలయాలను అంగన్వాడీ సెంటర్లను తనిఖీ చేసిన రాష్ట్ర ఫుడ్ సేఫ్టీ కమిషన్ అధికారులు





ఉప్పల్, సెప్టెంబర్11, ప్రజాజ్యోతి : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గర్భిణుల, చిన్నారుల, విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేవ శ్రద్ద వహిస్తూ వారికి పౌష్టికాహారం అందించడం జరుగుతుందని, అందులో ఏలాంటి నిర్లక్ష్యం వహించిన ఉపేక్షించేది లేదని తెలంగాణ రాష్ట్ర ఫుడ్ సేఫ్టీ కమీషన్ ఛైర్మన్ గోలి శ్రీనివాస్ అన్నతెలంగాణ రాష్ట్ర ఫుడ్ సేఫ్టీ కమీషన్ ఛైర్మన్ గోలి శ్రీనివాస్, సభ్యులు ఆనంద్, జ్యోతి లు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో శుక్రవారం పర్యటించారు. మేడ్చల్ తహాసీల్దారు కార్యాలయంలో కీసర ఆర్డిఓ వెంకట్ రెడ్డి ఛైర్మన్ కు, సభ్యులకు పుష్పగుచ్చం అందించి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ముందుగా మేడ్చల్ లోని చౌక ధరల ధుకాణాలను పరిశీలించి డీలర్ తో స్టాక్ వివరాలు,రిజిష్టర్ల నమాదులు పరిశీలించారు. చౌకధరల దుకాణం వద్ద ఫిర్యాదుల బాక్సులు అందుబాటులో ఉంచాలని, అదేవిధంగా ఫిర్యాదులు ఇచ్చేందుకు గాను జిల్లా సివిల్ సప్లై అధికారి, మండల తహాసీల్దార్ల ఫోన్ నంబర్లు ప్రజలకు అందుబాటులో ఉండేలా ప్రదర్శించాలని ఛైర్మన్ సూచించారు. సన్న బియ్యం అందుతున్నాయా అని, మీకు సౌకర్యవంతంగా డీలర్లు బియ్యం అందిస్తున్నారా అని స్థానిక ప్రజలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కిష్టాపూర్ లోని తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ ని సందర్శించి డైనింగ్ హాల్, స్టోర్ రూం పరిశీలించి ఎక్స్పైరీ డేట్ చెక్ చేస్తూ సరుకులను వాడాలని, నాణ్యమైన సన్నబియ్యం మాత్రమే వండాలని, బియ్యం నాణ్యత లేకుంటే వెంటనే అధికారులకు తెలియజేసి మార్చుకోవాలని తెలిపారు. స్కూలులో ఉడికించిన గుడ్లను పరిశీలించి వాటి రంగు మారిందని, తెల్లగా ఉండాల్సిన గుడ్లరంగు మారడానికి కారణాలు ఎమిటని అడిగారు. గుండ్లను సేకరించి ఎందుకురంగు మారాయని ఫుడ్ స్టేఫ్టీ అధికారి టెస్ట్ చేయించి నివేదిక అందించాలని ఆదేశించారు. విద్యార్థుల హెల్త్ చెకప్ రిజిష్టర్లను పరిశీలించి రక్తహీనత ఉన్న పిల్లల పట్ల ప్రత్యేక శ్రద్ద వహించి అవసరమైన పౌష్టికాహారాన్ని అందించాలని ప్రిన్సిపల్ కు సూచించారు. పేరెంట్స్ కమిటీ మీటింగులు నిర్వహిస్తున్నారా అని అడిగి తెలుసుకొని సంబంధిత రిజిష్టర్లను పరిశీలించారు. పదవ తరగతి విద్యారుల తో ముచ్చటిస్తూ స్కూల్ లో ఏమైనా సమస్యలున్నాయా అని, మెను ప్రకారం అల్పాహారం, భోజనం, స్నాక్స్ అందుతున్నాయా అని అడిగి తెలుసుకున్నారు. మంచినీరు టాయిలెట్లు మౌళిక వసతులు సరిగా ఉన్నాయా అని అడిగి, ఏవైనా సమస్యలుంటే ధైర్యంగా తమ దృష్టికి తీసుకురావాలని ఛైర్మన్ విద్యార్థులకు సూచించారు. నిర్భయంగా నిజాన్ని చెప్పే ధైర్యం ఉండాలని, అప్పుడే సమస్యలను ధైర్యంగా ఎదురుకుంటారని, తద్వారా భవిష్యత్తులో సమాజం పట్ల బాధ్యతగా ఉండగలరని విద్యార్థులకు భోధించారు. దమ్మాయిగూడా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి విద్యార్థులు అధిక సంఖ్యలో లంచ్ బాక్సులు తెచ్చుకోవడం గమనించిన కమీషన్ సభ్యులు, ఎందుకు ఇంటి నుండి బాక్స్ తెచ్చుకుంటున్నారని అడుగగా, విద్యార్థులు భోజనం సరిగా ఉండడం లేదని కమీషన్ దృష్టికి తీసుకువచ్చారు. ఇలాంటి లోపాలను ఉపేక్షించబోమని విచారించి సంబంధిత అధికారుల పై చర్యలు తీసుకుంటామని ఆదేశించారు. విద్యార్థులకు రుచికరమైన భోజనం అందించాలని, తాము మళ్లీ వచ్చి పరిశీలస్తామని అధికారులను హెచ్చరించారు. అనంతరందమ్మాయిగూడలోని అంబేద్కర్ నగర్ లోని, జవహార్ నగర్ మల్కాపురంలోని అంగన్ వాడీ కేంద్రాలను ఛైర్మన్ సభ్యులు సందర్శించారు. కేంద్రాలలో ఎంత మంది చిన్నారులున్నారని, ఎంతమంది గర్భిణులు వస్తారని, వారికి సరిపడా పౌష్టికాహారం, గుడ్డు, పాలు అందించడం జరుగుతుందా అని పరిశీలించారు. అంగన్ వాడీ సెంటర్లలో భోజనం మెను ప్రదర్శించాలని అదేశించారు. గర్భిణులు, 14 సంవత్సరాల లోపు పిల్లలకు పౌష్టికాహారం తీసుకోవడం వారి హక్కు అని, చట్టబద్దమైన ఈ హక్కును కచ్చితంగా అమలయ్యేలా చూడాల్సిన బాధ్యత కమీషన్ పైన ఉందన్నారు. ఈ హక్కు దారులకు నష్టం జరుగకుండా వారి హక్కులకు భంగం కలుగకుండా చూడడానికి కమీషన్ ఎప్పుడు సిద్దంగా ఉంటుందన్నారు. ఏక్కడైన సమస్యలు ఉంటే తమదృష్టికి తీసుకురావాలని సభ్యులు తమ ఫోన్ నంబర్లను గర్భిణి స్త్రీలకు అందజేసారు. ఈ పర్యటనలో నోడల్ అధికారి సాంబశివరావు, జిల్లా బిసి, ఎస్సీ, ఎస్టి, మైనారిటి సంక్షేమ అధికారులు ఝాన్సీరాణి, వినోద్ కుమార్, పద్మజా, కాంతమ్మ, డిఎం అండ్ హెచ్ఓ అనంద్, సివిల్ సప్లై అధికారులు సుగుణబాయి, శ్రీనివాస్, జిల్లా సంక్షేమ అధికారి శారద, తదితరులు పాల్గొన్నారు.

# పర్మిషన్ లేకుండా కడితే.. కూల్చివేతే!

అక్రమ కట్టడాలపై చేవెళ్ల మున్సిపాలిటీ కొరడా

కేసులు.. భారీ జరిమానాలు.. వాటర్ కనెక్షన్లు కట్

చేవెళ్ల మున్సిపల్ కమిషనర్ బి.యాదగిరి



**చేవెళ్ల, సెప్టెంబర్ 11(ప్రజా జ్యోతి):** మున్సిపాలిటీ పరిధిలో అనుమతులు లేకుండా అక్రమ నిర్మాణాలు చేపడితే కూల్చివేతతోపాటు క్రిమినల్ కేసులు, భారీ జరిమానాలు విధిస్తామని, అంతేకాకుండా అక్రమ కట్టడాలకు ఉన్న మంచినీటి కనెక్షన్లను సైతం కట్ చేస్తామని మున్సిపల్ కమిషనర్ బి.యాదగిరి హెచ్చరించారు. నిబంధనలకు విరుద్ధంగా అదనపు అంతస్తులు నిర్మించడం, అనుమతి పొందిన ప్లాన్‌కు భిన్నంగా నిర్మాణాలు చేపట్టడం, ఆక్రమణలకు పాల్పడటాన్ని సహించేది లేదన్నారు. పట్టణం ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి చెందాలంటే ప్రజలు మున్సిపల్ నిబంధనలు పాటించాలని సూచించారు. ఇల్లు, భవనం నిర్మించాలంటే బిల్డ్ నౌ విధానం ద్వారా ముందస్తు అనుమతి పొందిన తర్వాతే పనులు ప్రారంభించాలని కమిషనర్ తెలిపారు. అనుమతి పత్రంలో పేర్కొన్న ప్లాన్, కొలతల ప్రకారమే నిర్మాణం చేపట్టాలన్నారు. అనుమతి లేకుండా లేదా నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన కట్టడాలపై నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. టౌన్ ప్లానింగ్ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై తెలంగాణ మున్సిపల్ చట్టం--2019 ప్రకారం క్రిమినల్ కేసులు నమోదు చేసి భారీ జరిమానాలు విధిస్తామని చెప్పారు. అక్రమ నిర్మాణాలకు ఉన్న మంచినీటి కనెక్షన్లను కూడా తొలగిస్తామని హెచ్చరించారు.

కొనేముందు చెక్ చేయాలి ప్లాట్లు, ఇళ్లు కొనుగోలు చేసే ముందు వాటికి మున్సిపల్ అనుమతులు ఉన్నాయో లేదో తప్పనిసరిగా పరిశీలించాలని కమిషనర్ సూచించారు. అనుమతులు లేని అక్రమ నిర్మాణాలను కొనుగోలు చేసి ప్రజలు నష్టపోవద్దని కోరారు. అనుమతి పత్రం అక్కడే ఉండాలి

ఇంటి నిర్మాణానికి అనుమతి పొందిన ప్రతి ఒక్కరూ నిర్మాణం జరిగే ప్రదేశంలో ఇంటి నిర్మాణ అనుమతి పత్రాన్ని తప్పనిసరిగా ఉంచాలని కమిషనర్ బి.యాదగిరి తెలిపారు.

# తన రాజకీయ భవిష్యత్తుకే గ్యారెంటీ లేనోడు.. తెలంగాణ ఫ్యూచర్‌ను ప్రశ్నిస్తాడా?

కేటీఆర్ వ్యాఖ్యలపై గ్యారాల,శ్రీనివాస్ గౌడ్ ధ్వజం.. సీఎం రేవంత్‌రెడ్డి పాలనపై ప్రశంసలు

**అబ్దుల్లాపూర్ మెట్టు సెప్టెంబర్ 11 (ప్రజాజ్యోతి)** తెలంగాణ అభివృద్ధికి, యువత భవిష్యత్తుకు కీలకంగా మారనున్న ఫ్యూచర్ సిటీపై ప్రతిపక్ష నేతలు అడ్డగోలు వ్యాఖ్యలు చేయడం సరికాదని పెద్ద అంబర్‌పేట్ మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్, జీఎస్ సేవా సమితి చైర్మన్ గ్యారాల, శ్రీనివాస్ గౌడ్ అన్నారు. అధికారంలో ఉన్న సమయంలో తెలంగాణ అభివృద్ధిని అడ్డుకున్న వారు ఇప్పుడు రాష్ట్ర భవిష్యత్తును మార్చే ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టులపై విమర్శలు చేయడం విడ్డూరంగా ఉందని ఆయన మండిపడ్డారు.“తన రాజకీయ భవిష్యత్తుకే గ్యారెంటీ లేనోడు.. తెలంగాణ ఫ్యూచర్ సిటీని రద్దు చేస్తాడట!” అంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై గ్యారాల, శ్రీనివాస్ గౌడ్ తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు. ఫ్యూచర్ సిటీని రద్దు చేయడం ఎవరి వల్లా కాదని, తెలంగాణ యువత భవిష్యత్తుకు అడ్డుపడే రాజకీయాలకు ప్రజలే చరమగీతం పాడుతారని స్పష్టం చేశారు.

ప్రపంచ పటంలో హైదరాబాద్.. రేవంత్ సర్కార్ దూకుడు

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం హైదరాబాద్‌ను గ్లోబల్ సిటీగా తీర్చిదిద్దడంతో పాటు తెలంగాణను ప్రపంచస్థాయి పెట్టుబడులకు కేంద్రంగా మార్చేందుకు ముందుకు సాగుతోందని శ్రీనివాస్ గౌడ్ పేర్కొన్నారు. రాష్ట్రానికి భారీ పెట్టుబడులు, కొత్త పరిశ్రమలు, ఉపాధి అవకాశాలు తీసుకురావడమే లక్ష్యంగా ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు తెలంగాణ యువతకు కొత్త అవకాశాల తలుపులు తెరుస్తున్నాయని అన్నారు.“మీకు ఫ్యూచర్‌పై నమ్మకం లేకపోవచ్చు.. కానీ తెలంగాణ ప్రజలకు తమ ఫ్యూచర్‌పై పూర్తి నమ్మకం ఉంది. యువత ఉపాధి, పరిశ్రమలు, పెట్టుబడులు, ఆధునిక మౌలిక వసతుల కోసం ఎదురుచూస్తోంది. అలాంటి సమయంలో అభివృద్ధి ప్రాజెక్టులను అడ్డుకునే రాజకీయాలు ప్రజలు హర్షించరు” అని ఆయన అన్నారు.తెలంగాణను వెనక్కి లాగే ప్రయత్నాలను ప్రజలు తిప్పికొడతారని,రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రభుత్వం తీసుకునే నిర్ణయాలకు ప్రజల మద్దతు ఉంటుందని గ్యారాల,శ్రీనివాస్ గౌడ్ తెలిపారు.



# అమావాస్య అన్నదాన కార్యక్రమంలో ముద్దం నర్సింహ యాదవ్

శ్రీ కనకదుర్గమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు.. భక్తులకు అన్నప్రసాద వితరణ



**బోయిన్ పల్లి, సెప్టెంబర్ 11 (ప్రజా జ్యోతి):** హస్మత్‌పేట్ డివిజన్ అంజయ్యనగర్ రిటైల్ మార్కెట్ సమీపంలోని శ్రీ కనకదుర్గమ్మ దేవాలయంలో ఆర్యవైశ్య సంఘం--అమావాస్య అన్నదాన కమిటీ బోయిన్‌పల్లి ఆధ్వర్యంలో అమావాస్య అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఓల్డ్ బోయిన్‌పల్లి మాజీ కార్పొరేటర్ ముద్దం నర్సింహ యాదవ్ ముఖ్య అతిథిగా హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులు, స్థానికులకు అన్నప్రసాదాన్ని వితరణ చేశారు.ఈ సందర్భంగా ముద్దం నర్సింహ యాదవ్ మాట్లాడుతూ ఆధ్యాత్మికతతో పాటు సమాజ సేవకు ప్రాధాన్యతనిస్తూ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న నిర్వాహకులను అభినందించారు.కార్యక్రమంలో రిటైల్ మార్కెట్ చైర్మన్ మక్కల సత్యనారాయణ, దండుగుల రమేష్, దండుగుల నర్సింగరావు, ఏడుకొండలు, ప్రాజెక్ట్ చైర్మన్ ఎలకంటి సత్యమూర్తి, కమిటీ అధ్యక్షులు గాదె శంకర్, రామకృష్ణ, పూర్ణచందర్, అశోక్, బాలేశం తదితర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# బూత్ లెవెల్ ఆఫీసర్

(బియల్ ఓ) ల జీతాలను చెల్లించండి.

ఉప్పల్ జోనల్ కమిషనర్ ఎలక్ట్రో రిజిస్ట్రేషన్ ఆఫీసర్ (ఈ ఆర్ ఓ ) రాధిక గుప్తా కు వినతి పత్రం.




**ఉప్పల్,సెప్టెంబర్ 11, ప్రజా జ్యోతి** :ఉప్పల్ నియోజకవర్గ పరిధిలో ఎన్నికల విధులు నిర్వహిస్తున్న బూత్ లెవెల్ ఆఫీసర్ ( బి ఎల్ ఓ ) లకు మూడు నెలలుగా జీతాలు రాక ఇబ్బందులు పడుతున్న దృశ్యం. కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్ ) కార్యక్రమం తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా జరిగింది. ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహిస్తున్న బిఎల్ఓ లకు మూడు నెలలుగా జీతాలు చెల్లించకపోవడం బాధాకరం. కావున శుక్రవారం ఉప్పల్ జోనల్ కమిషనర్, ఎలక్ట్రోల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ రాధిక గుప్తాకు ఉప్పల్ బీఆర్ఎస్ నాయకులు వారి కార్యాలయం లో కలిసి స్థానికంగా బిఎల్వోలు ఓటర్ల జాబితా సవరణ, కొత్త ఓటర్ల నమోదు, చనిపోయిన వారి ఓట్లు తొలగింపు, ఇంటింటి సర్వే, తదితర ఎన్నికల సంబంధిత విధులను బాధ్యతగా నిర్వహిస్తున్న వారికి మూడు నెలలుగా జీతాలు రావడం లేదని వారి ఆవేదన, బాధ చెప్పలేని పరిస్థితిలో ఉందని, వారికి త్వరత గతిన జీతభత్యాలు చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ బి ఆర్ ఎస్ నాయకులు మేకల మధుసూదన్ రెడ్డి, ముష్యం శ్రీనివాస్, అన్న బాలకృష్ణ, పూడూరు జితేందర్ రెడ్డి, నవీన్ చారి, చింతల నరసింహారెడ్డి, రోషన్, శ్రీకాంత్, మధు, మల్లేష్ తదితర బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నిత్యావసర సామగ్రి పంపిణీ



**చేవెళ్ల సెప్టెంబర్ 11(ప్రజా జ్యోతి):** చేవెళ్ల మున్సిపాలిటీ 14వ వార్డులోని ఆదర్శ కళాశాలలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న నిత్యావసర సామగ్రిని శుక్రవారం పంపిణీ చేశారు. మున్సిపల్ చైర్‌పర్సన్ దేవర సమతా వెంకట్‌రెడ్డి, వైస్ చైర్మన్ కాసుల రాముగౌడ్, 14వ వార్డు కౌన్సిలర్ మద్దెల శ్రీనివాస్ విద్యార్థులకు ప్లేట్లు, స్పూన్లు, గ్లాసులు, జగ్గులు, బెడ్‌షీట్లు, ట్రంక్ పెట్టెలను అందజేశారు.;ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. విద్యార్థుల చదువుకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వం విద్యారంగానికి ప్రాధాన్యమిస్తూ పలు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకుని క్రమశిక్షణతో చదివి ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు. కళాశాలలో విద్యార్థులకు అవసరమైన మౌలిక సదుపాయాలు, ఇతర సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# బంకమట్టితో గణపయ్యకు ప్రాణం పోసిన కుంట్లూరు హై స్కూల్ విద్యార్థినిలు

విద్యార్థినుల సృజనాత్మకతకు ఉపాధ్యాయుల ప్రశంసలు..

దార్ల,అక్షిత బృందానికి ప్రథమ బహుమతి

**అబ్దుల్లాపూర్‌మెట్, సెప్టెంబరు 11 (ప్రజాజ్యోతి)**: వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని కుంట్లూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు తమ సృజనాత్మకతకు పదును పెట్టారు.విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీయడంతో పాటు సంప్రదాయ పండుగల ప్రాధాన్యతను తెలియజేసే ఉద్దేశంతో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు వినూత్న కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా 6, 7, 8 తరగతులకు చెందిన విద్యార్థినీ,విద్యార్థులు బంకమట్టితో తమ ఊహాశక్తికి అనుగుణంగా విభిన్న ఆకృతుల్లో గణపయ్య ప్రతిమలను రూపొందించారు.ఎంతో ఆసక్తి, ఉత్సాహంతో విద్యార్థులు పాల్గొని తమ కళాత్మక నైపుణ్యాన్ని చాటుకున్నారు.

**అక్షిత బృందం ప్రత్యేక ఆకర్షణ**

7వ తరగతి విద్యార్థినులు దార్ల అక్షిత, అఖిల, లాస్య, రూప, అంజలి తదితరులతో కూడిన బృందం రూపొందించిన గణపయ్య ప్రతిమ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.గణపయ్య తలపై శివుడి ఆభరణంగా భావించే ఐదు తలల నాగరాజు ఆకృతిని ఛత్రంలా రూపొందించడం చూపరులను విశేషంగా ఆకట్టుకుంది. సంప్రదాయ భావనకు సృజనాత్మకతను జోడించి రూపొందించిన ఈ ప్రతిమకు ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.విద్యార్థులు రూపొందించిన గణపతి ప్రతిమలను పరిశీలించిన ఉపాధ్యాయులు దార్ల, అక్షిత బృందాన్ని ప్రథమ బహుమతికి ఎంపిక చేసినట్లు తెలిపారు.

**విద్యతోపాటు సృజనాత్మకతకు పెద్దపీట**

ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడంతో పాటు వారిలోని సృజనాత్మకత, కళాత్మక నైపుణ్యాలను వెలికితీసేందుకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను అన్ని రంగాల్లో తీర్చిదిద్దేందుకు ఉపాధ్యాయ బృందం కృషి చేస్తోందన్నారు. నేడు ఉన్నత పదవుల్లో కొనసాగుతున్న ఎంతోమంది ప్రముఖులు ఒకప్పుడు ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యనభ్యసించిన విషయాన్ని ఆయన గుర్తుచేశారు.అనంతరం ఉపాధ్యాయులు



సతీష్‌కుమార్, మురళీకృష్ణ, రామ్మోహన్‌రెడ్డి, శ్రీనివాస్, మురళీమోహన్, అరుణ సురేఖ, రమాదేవి, భాగ్య, శిరీష మాట్లాడుతూ.. విద్యార్థులకు పాఠ్యాంశాలను బోధించడంతో తమ బాధ్యత ముగిసిపోదన్నారు. చదువుతోపాటు విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించేలా ప్రోత్సహించడమే తమ లక్ష్యమని తెలిపారు. సందర్భానుసారంగా ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహిస్తూ విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలుగులోకి తీసుకువస్తున్నామని చెప్పారు.కార్యక్రమంలో హైస్కూల్ అటెండర్ ఎస్.కె. అన్వర్ బాయ్‌తో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

# మహిళా విభాగం రాష్ట్ర కార్యదర్శిగా దుగ్గాని శ్యామల

**అబ్దుల్లాపూర్ మెట్టు సెప్టెంబరు 11 (ప్రజాజ్యోతి)**:అంతర్జాతీయ మానవ హక్కుల సంక్షేమ ట్రస్ట్ తెలంగాణ మహిళా విభాగం రాష్ట్ర కార్యదర్శిగా దుగ్గాని శ్యామల నియమితులయ్యారు. ఈ మేరకు ట్రస్ట్ నిర్వాహకులు ఆమెకు నియామక ధ్రువీకరణ పత్రాన్ని అందజేశారు. మానవ హక్కుల పరిరక్షణ, సామాజిక సేవ, ప్రజలకు--ప్రభుత్వానికి మధ్య సమన్వయం పెంపొందించడం, సమాజంలో శాంతి స్థాపనకు కృషి చేయడం వంటి లక్ష్యాలతో పనిచేస్తున్న సంస్థలో శ్యామలకు బాధ్యతలు అప్పగించారు.ట్రస్ట్ జారీ చేసిన నియామక పత్రంలో శ్యామల సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటున్న వ్యక్తిగా పేర్కొంది. ఆమె అనుభవం, సామాజిక సేవా దృక్పథం సంస్థ కార్యకలాపాల విస్తరణకు దోహదపడుతుందని ఆశాభావం వ్యక్తం చేసింది. ముఖ్యంగా మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలు, హక్కుల ఉల్లంఘనలపై అవగాహన కల్పించడంతో పాటు బాధితులకు అండగా నిలవాల్సిన బాధ్యతను అప్పగించింది.మహిళా హక్కుల కోసం కృషి:

రాష్ట్ర కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించిన దుగ్గాని శ్యామల తెలంగాణలో మహిళలకు మానవ హక్కులు, చట్టపరమైన హక్కులపై అవగాహన కల్పించేందుకు కార్యక్రమాలు చేపట్టాలని నిర్ణయించినట్లు తెలిపారు. మహిళలు, బలహీన వర్గాలు ఎదుర్కొంటున్న సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేయనున్నట్లు పేర్కొన్నారు.సామాజిక సేవకు గుర్తింపు:

మానవ హక్కులు, శాంతి, సామాజిక సేవా రంగాల్లో చేస్తున్న కృషికి గుర్తింపుగా తనకు ఈ బాధ్యతలు అప్పగించడం ఆనందంగా ఉందని దుగ్గాని శ్యామల పేర్కొన్నారు. ట్రస్ట్ ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తూ మహిళల హక్కుల పరిరక్షణకు తన వంతు కృషి చేస్తానన్నారు.




# షాబాద్ మండలంలో గ్రామీణ రహదారులను వెంటనే అభివృద్ధి చేయాలి

**పొన్న రాజీవ్ రెడ్డి బిజెపి జనరల్ సెక్రెటరీ**

**బూతు అధ్యక్షులు అశోక్**

**దెబ్బతిన్న రోడ్లకు మరమ్మతులు.. అవసరమైన చోట్ల బ్రిడ్జిలు, కల్వర్టులు నిర్మించాలి**





**షాబాద్, సెప్టెంబర్ 11 ( ప్రజాజ్యోతి )** షాబాద్ మండలంలోని గ్రామీణ రహదారుల అభివృద్ధి, దెబ్బతిన్న రహదారుల పునర్నిర్మాణం, అవసరమైన ప్రాంతాల్లో బ్రిడ్జిలు మరియు కల్వర్టుల నిర్మాణం చేపట్టాలని కోరుతూ బీజేపీ షాబాద్ మండల నాయకులు తహసీల్దార్ (వీ=వా) గారికి వినతిపత్రం సమర్పించారు. షాబాద్ మండల పరిధిలోని పలు గ్రామాలకు అనుసంధానంగా ఉన్న ప్రధాన మరియు గ్రామీణ రహదారులు చాలా కాలంగా దెబ్బతిన్న స్థితిలో ఉండటంతో ప్రజలు, రైతులు, విద్యార్థులు, ఉద్యోగులు మరియు వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని నాయకులు తెలిపారు. ముఖ్యంగా వర్షాకాలంలో రోడ్లపై ఏర్పడిన గుంతలు, బురద, నీటి ప్రవాహం కారణంగా రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతోందన్నారు. అత్యవసర వైద్య సేవలు, విద్యార్థుల రాకపోకలు, వ్యవసాయ ఉత్పత్తుల రవాణా మరియు నిత్యావసర అవసరాలకు ఈ రహదారులు ఎంతో కీలకమైనవని తెలిపారు. ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని సంబంధిత శాఖల అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన నిర్వహించి, అత్యవసరంగా రహదారి మరమ్మతులు మరియు అభివృద్ధి పనులు చేపట్టాలని తహసీల్దార్ ను కోరారు. అదేవిధంగా కొమరబండ మరియు బొబ్బిలిగామ గ్రామాల పరిధిలోని వాగులు, కాలువల వద్ద ప్రజల రాకపోకలకు ఇబ్బందులు కలుగుతున్న ప్రాంతాలను గుర్తించి, అవసరమైన చోట్ల బ్రిడ్జిలు మరియు కల్వర్టులు నిర్మించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. రోడ్లు లేని గ్రామాలకు కొత్తగా తార్ రోడ్లు, సీసీ రోడ్లు మరియు లింక్ రోడ్లు మంజూరు చేయడంతో పాటు, ప్రస్తుతం పూర్తిగా దెబ్బతిన్న రహదారులను నాణ్యతా ప్రమాణాలతో పునర్నిర్మించాలని బీజేపీ నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు మద్దిరి మానయ్య, దీజేవీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కూతురు మహేందర్, సీనియర్ నాయకులు లంబాడి రాము, మండల జనరల్ సెక్రటరీ దాదే హరీష్, మండల వైస్ ప్రెసిడెంట్ శేఖర్, కోశాధికారి నారాయణ, సీనియర్ నాయకులు లింగాల మహేందర్, విజయ్ కుమార్, కృష్ణ కమ్మరి, రమేష్ గూడెం, అనంతం, శివరాజ్, రమేష్ గంధం, రమేష్, నవీన్ కుమార్, మహేష్, సూర్యప్రకాష్, వివేక్, బూత్ అధ్యక్షులు మల్లేష్, రవీందర్, మల్లికార్జున్, ముత్యం రెడ్డి, నాయకులు వంశీ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు వీ=వా గారికి వినతిపత్రం సమర్పించి, గ్రామీణ రహదారుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. ప్రజలకు సురక్షితమైన, సౌకర్యవంతమైన రహదారులు అందుబాటులోకి వచ్చేలా సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేసి తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం బీజేపీ ప్రజల తరపున నిరంతరం పోరాడుతుందన్నారు , రహదారుల సమస్యలు పరిష్కారమయ్యే వరకు సంబంధిత అధికారుల దృష్టికి సమస్యను తీసుకెళ్తామని నాయకులు

# గిరిజన హక్కుల పోరాటంకై అసెంబ్లీ ముట్టడిలో తలకొండపల్లి నేతలు అరెస్ట్

**తలకొండపల్లి,సెప్టెంబర్ 11 (ప్రజాజ్యోతి):** లంబాడీల ఐక్యవేదిక హక్కుల సమితి పిలుపుమేరకు చేపట్టిన చలో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమంలో భాగంగా శుక్రవారం గిరిజన నాయకులను పోలీసులు ముందస్తు అరెస్టులు చేపట్టారు.గురు సేవాలాల్ మహారాజ్ జయంతిని అధికారిక సెలవు దినంగా ప్రకటించాలని,వేడుకల నిర్వహణకు రూ.100 కోట్లు కేటాయించాలని,గిరిజన తండాలకు తాగునీటి సౌకర్యం కల్పించాలని మరియు ఎస్టీల రిజర్వేషన్ల హక్కులను పూర్తిగా పరిరక్షించి రాజ్యాంగబద్ధమైన రక్షణ కల్పించాలని డిమాండ్ చేస్తూ ఈ ఆందోళన చేపట్టారు.ఈ క్రమంలో తలకొండపల్లి మండలానికి చెందిన భాణావత్ శ్రీరామ్ నాయక్ ను పోలీసులు అరెస్ట్ చేశారు.అణచివేత చర్యలతో గిరిజనుల ఆత్మగౌరవాన్ని,హక్కులను అణచలేరని,తండాల అభివృద్ధి కోసం తమ పోరాటం నిరంతరం కొనసాగుతుందని లంబాడీల ఐక్యవేదిక హక్కుల సమితి తలకొండపల్లి మండల శాఖ తెలిపింది.



# ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తా

ఇములనర్వ సర్పంచ్ లలిత గోపాల్ నాయక్

అండర్ డ్రైనేజ్ పనులు ప్రారంభించిన సర్పంచ్ లలిత గోపాల్ నాయక్



**కొత్తూర్ సెప్టెంబర్ 11 (ప్రజా జ్యోతి)** ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని ఇములనర్వ సర్పంచ్ లలిత గోపాల్ నాయక్ అన్నారు. శుక్రవారం కొత్తూరు మండలంలోని ఇములనర్వ గ్రామపంచాయతీ పరిధిలోని 8వ వార్డ్ మొకిత్,13వ వార్డ్ పెంటనోళ్ళ సునీత వార్డ్ లో అండర్ డ్రైనేజ్ పనులను సర్పంచ్ లలిత గోపాల్ నాయక్,ఉప సర్పంచ్ సిరాజ్ తో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..స్థానికంగా నెలకొన్న సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామని సర్పంచ్ లలిత గోపాల్ నాయక్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సిరాజ్,వార్డు సభ్యులు కమ్మరి హైమావతి, పాత్లావత్ బిచ్చ,ఎల్లారపు మాధవి,సయ్యద్ రియాజ్ పాషా,ప్రేమ్ కుమార్,కే లక్ష్మి, మంజుల,సాలి,రాజేందర్, పెంటనోళ్ల రవికుమార్,కుక్కోళ్ల కుమార్,గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# నూతన కేబుల్ వైరుతో బస్తీవాసులకు ఊరట

. ముద్దం నర్సింహా యాదవ్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన బస్తీవాసులు





**ఓల్డ్ బోయిన్‌పల్లి, సెప్టెంబర్ 11 (ప్రజా జ్యోతి):** ఓల్డ్ బోయిన్‌పల్లి డివిజన్‌లోని యాదవ్ బస్తీ, కుమ్మర బస్తీలలో విద్యుత్ వైర్ల సమస్యతో ప్రజలు ఇబ్బందులు పడుతున్న విషయం మాజీ కార్పొరేటర్ ముద్దం నర్సింహా యాదవ్ దృష్టికి తీసుకెళ్లారు.స్పందించిన ఆయన తన సొంత నిధులతో సుమారు రూ.లక్ష వ్యయంతో 65 మీటర్ల నూతన కేబుల్ వైరును ఏర్పాటు చేయించారు.విద్యుత్ సమస్యకు తక్షణ పరిష్కారం చూపినందుకు బస్తీవాసుల తరపున బీఆర్ఎస్ యువ నాయకుడు బాబ్బ సేత్, స్థానిక యువకులు ముద్దం నర్సింహా యాదవ్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ సందర్భంగా బాబ్బ సేత్ మాట్లాడుతూ బస్తీలలో ఏ సమస్య ఉన్నా ముద్దం నర్సింహా యాదవ్ దృష్టికి తీసుకువెళ్తే తక్షణమే స్పందించి పరిష్కారానికి కృషి చేస్తున్నారని తెలిపారు.గతంలో కూడా డ్రైనేజీ, సీసీ రోడ్లు, వీధి దీపాలు తదితర అభివృద్ధి పనులు చేపట్టారని పేర్కొన్నారు. కార్యక్రమంలో బస్తీ పెద్దలతో పాటు స్థానిక యువకులు నిఖిల్, హనుమంతు, ముఖేష్, మాధవ్, మహేష్, సాయి, బాలు, ప్రసాద్, టీంకు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా చాకలి ఐలమ్మ వర్ధంతి

. దొరలు, భూస్వామ్య వ్యవస్థపై పోరాడిన ధీరవనిత: జంపన ప్రతాప్



**న్యూ బోయిన్‌పల్లి, సెప్టెంబర్ 11 (ప్రజా జ్యోతి):** న్యూ బోయిన్‌పల్లి రజక సంఘం ఆధ్వర్యంలో గురువారం తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి కంటోన్మెంట్ బోర్డు మాజీ వైస్ చైర్మన్ జంపన ప్రతాప్ ముఖ్య అతిథిగా హాజరై ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జంపన ప్రతాప్ మాట్లాడుతూ దొరలు, భూస్వామ్య వ్యవస్థకు వ్యతిరేకంగా ధైర్యంగా పోరాడిన వీరనారి చాకలి ఐలమ్మ అని కొనియాడారు.రైతాంగ హక్కుల కోసం ఆమె చేసిన పోరాటం స్ఫూర్తిదాయకమని అన్నారు.కార్యక్రమంలో రజక సంఘం ప్రతినిధులు బాలరాజు, నర్సింగ్, రాములు, ముకేశ్, వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# కంటోన్మెంట్‌లో కమ్యూనిటీ హాళ్లకు రూ.8.50 కోట్లు

. మంత్రి శ్రీధర్ బాబుకు ఎమ్మెల్యే శ్రీగణేష్ ప్రత్యేక కృతజ్ఞతలు



**బోయిన్ పల్లి, సెప్టెంబర్ 11 (ప్రజా జ్యోతి)**: సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గంలో 28 కమ్యూనిటీ హాళ్ల నిర్మాణం, అసంపూర్తి పనుల పూర్తి, మరమ్మతుల కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.8.50 కోట్ల నిధులు మంజూరు చేసింది.కమ్యూనిటీ హాళ్లకు నిధులు మంజూరు చేయాలని గత అసెంబ్లీ సమావేశాల్లో ఎమ్మెల్యే శ్రీగణేష్ చేసిన విజ్ఞప్తికి స్పందించిన మంత్రి శ్రీధర్ బాబు హామీ మేరకు ప్రభుత్వం నిధులు విడుదల చేసింది. ఈ సందర్భంగా అసెంబ్లీలో మంత్రి శ్రీధర్ బాబును ఎమ్మెల్యే శ్రీగణేష్ మర్యాదపూర్వకంగా కలిసి కంటోన్మెంట్ ప్రజల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.నిధుల మంజూరుకు సహకరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రి శ్రీధర్ బాబు, ఇన్‌చార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్‌లకు ఎమ్మెల్యే ధన్యవాదాలు తెలిపారు. కంటోన్మెంట్‌లో మెరుగైన మౌలిక వసతులు కల్పించి నవ కంటోన్మెంట్ నిర్మాణమే తన లక్ష్యమని శ్రీగణేష్ పేర్కొన్నారు.

# వినాయక నిమజ్జనానికి బోయిన్ చెరువు సిద్ధం

**14 నుంచి 24 వరకు నిమజ్జనాలు.. భద్రత, విద్యుత్, పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి**
**వినాయక నిమజ్జనాల కోసం హస్మత్‌పేట్ బోయిన్ చెరువు వద్ద కొనసాగుతున్న ఏర్పాట్లు.**
**నిమజ్జన ప్రాంతంలో ఏర్పాటు చేసిన హైమాస్ట్ లైట్లు, ఇతర సౌకర్యాలు.**
**వినాయక విగ్రహాల నిమజ్జనానికి సిద్ధం చేస్తున్న బోయిన్ చెరువు,కొలనును శుభ్రం**





**బోయిన్ పల్లి, సెప్టెంబర్ 11 (ప్రజా జ్యోతి):** వినాయక నిమజ్జనాలకు హస్మత్‌పేట్ బోయిన్ చెరువు ముస్తాబవుతోంది. ఈ నెల 14 నుంచి 24 వరకు జరగనున్న నిమజ్జనాలను దృష్టిలో ఉంచుకుని వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, పోలీసులు విస్తృత ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రతి ఏడాది వెయ్యికి పైగా వినాయక విగ్రహాలు నిమజ్జనం చేసే ప్రాంతం కావడంతో అందుకు అనుగుణంగా సౌకర్యాలు కల్పిస్తున్నారు.చెరువు కట్టపై హైమాస్ట్ లైట్లు, విద్యుత్ దీపాలు, సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. నిమజ్జన ప్రాంతంలో షెడ్లు, మరుగుదొడ్లు, పోలీస్ కంట్రోల్ రూమ్, హెల్త్ సెంటర్ తదితర సౌకర్యాలను సిద్ధం చేస్తున్నారు. త్వరలో నాలుగు భారీ క్రేన్లను ఏర్పాటు చేసి విగ్రహాల నిమజ్జనాన్ని వేగంగా పూర్తి చేసేలా చర్యలు చేపడుతున్నారు.

**.విద్యుత్ సరఫరాకు ప్రత్యేక ఏర్పాట్లు..**

నిమజ్జన సమయంలో విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా 500 కేవీ సామర్థ్యం గల రెండు ట్రాన్స్‌ఫార్మర్లు, 160 కేవీ సామర్థ్యం గల రెండు ట్రాన్స్‌ఫార్మర్లు, అదనంగా జనరేటర్లను ఏర్పాటు చేయనున్నట్లు అధికారులు తెలిపారు. చెరువు పరిసరాల్లో విద్యుత్ దీపాల ఏర్పాట్లు చేస్తున్నారు.

**. పారిశుద్ధ్యం.. తాగునీటికి ప్రాధాన్యం..**

చెరువులోని మురుగునీరు, చెత్తాచెదారాన్ని తొలగించి శుభ్రపరిచే పనులు కొనసాగుతున్నాయి.జలమండలి అధికారులు నిమజ్జనానికి వచ్చే భక్తులు, ప్రజల కోసం వాటర్ ప్యాకెట్ల పంపిణీకి ఏర్పాట్లు చేస్తున్నారు.

**. భద్రతకు పటిష్ట చర్యలు..**

ప్రమాదవశాత్తు ఎవరైనా చెరువులో పడితే వెంటనే రక్షించేందుకు గజ ఈతగాళ్లు, లేక్ వ్యూ పోలీసులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటున్నారు. చెరువు కట్టకు ఇరువైపులా సీసీ కెమెరాలతో నిఘా ఏర్పాటు చేస్తున్నారు.అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసు బందోబస్తును పెంచుతున్నారు.

**. ట్రాఫిక్ నియంత్రణపై దృష్టి..**



నిమజ్జనాల సందర్భంగా ట్రాఫిక్ రద్దీని నియంత్రించేందుకు ఈ నెల 14 నుంచి చెరువు కట్టపై వన్‌వే అమలు చేయనున్నట్లు అధికారులు తెలిపారు. బ్యాండ్ బృందాలను చెరువు కట్టపైకి అనుమతించకుండా స్వాగత వేదిక వద్దనే నిలిపివేసి, విగ్రహాలను ఎప్పటికప్పుడు నిమజ్జనం చేసి లారీలను వెంటనే తరలించేలా ప్రణాళిక రూపొందించారు.ఎంఎంసీ, నీటిపారుదల శాఖ, విద్యుత్ శాఖ, జలమండలి, పోలీసు తదితర విభాగాల అధికారులు ఏర్పాట్లను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు. నిమజ్జనానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సమన్వయంతో అన్ని చర్యలు చేపడుతున్నట్లు అధికారులు తెలిపారు.

# అంగరంగ వైభవంగా పడకల్ గ్రామంలో బోనాల పండుగ సంబరాలు

**తలకొండపల్లి,సెప్టెంబర్ 11 (ప్రజాజ్యోతి):** తలకొండపల్లి మండలంలోని పడకల్ గ్రామంలో బోనాల పండుగ ఉత్సవాలు అత్యంత వైభవంగా,భక్తిశ్రద్ధలతో శుక్రవారం జరిగాయి.గ్రామ సర్పంచ్ డోకూరి సునీత ప్రభాకర్ రెడ్డి మరియు ఆలయాల బృందం ఆధ్వర్యంలో ఈ ఉత్సవాలు నిర్వహించారు.బోనాల ఉత్సవాల్లో భాగంగా గ్రామ మహిళలందరూ సంప్రదాయ దుస్తులతో నెత్తిన బోనాలు ఎత్తుకొని,డబ్బు చప్పులు నడుమ భక్తి పాటలు పాడుతూ గ్రామ విధుల గుండా ఊరేగింపుగా అమ్మవారి ఆలయానికి చేరుకున్నారు మ.అమ్మవారికి బోనాల సమర్పించి గ్రామ సుభిక్షంగా ఉండాలని మొక్కుకున్నారు.అనంతరం గ్రామ సర్పంచ్ సునీత ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ...గ్రామ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో,సుఖసంతోషాలతో ఉండాలని,పాడిపంటలు సమృద్ధిగా పండాలని అమ్మవారిని ప్రార్థించినట్లు



తెలిపారు.తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక అయిన బోనాల పండుగను పడకల్ లో ఘనంగా నిర్వహించడం సంతోషకరమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమంతో పాటు సంస్కృతి సంప్రదాయాల పరిరక్షణకు కట్టుబడి ఉంటుందని పేర్కొన్నారు.ఉత్సవాలను విజయవంతం చేసిన గ్రామ పెద్దలకు,యువకులకు,కుల సంఘాలకు,పోలీసు సిబ్బందికి మరియు డప్పు కళాకారులకు పేరుపేరునా



కృతజ్ఞతలు తెలిపారు.ఈ వేడుకల్లో డీసీసీ ప్రధాన కార్యదర్శి డి.రఘురాములు,మార్కెట్ కమిటీ డైరెక్టర్ అజీమ్,మాజీ సర్పంచులు పయ్యావుల రమేష్ యాదవ్,బండి రఘుపతి,బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి డిగ్రీ కృష్ణ,ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు చెన్నకేశవులు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జుట్టు తిరుపతి ముదిరాజ్,జులపల్లి శ్రీనివాస్,శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# శంకర్‌పల్లి మున్సిపల్ కమిషనర్ తీరుపై వైస్ ఛైర్‌పర్సన్ తీవ్ర ఆవేదన, సంచలన ఆరోపణలు..

**శంకర్ పల్లి: సెప్టెంబర్ 11( ప్రజా జ్యోతి )** శంకర్‌పల్లి మున్సిపాలిటీలో విభేదాలు భగ్గుమన్నాయి. మున్సిపల్ కమిషనర్ తీరుపై వైస్ చైర్‌పర్సన్ జూలకంటి శ్వేతా పాండురంగారెడ్డి తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తూ సంచలన ఆరోపణలు చేశారు. శుక్రవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ.

**ప్రోటోకాల్ పాటించడం లేదు:**

మున్సిపాలిటీకి ఎన్నికైన ప్రజా ప్రతినిధి అయిన తనకు కమిషనర్ కనీస గౌరవం, ప్రాధాన్యత ఇవ్వడం లేదని ఆమె ఆరోపించారు. మున్సిపాలిటీకి సంబంధించిన కీలక నిర్ణయాలు, అభివృద్ధి పనులు, ఫైళ్ల విషయంలో తనకు ఎలాంటి సమాచారం ఇవ్వడం లేదని, ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకుంటున్నారని మండిపడ్డారు. ఇది ప్రజాస్వామ్య విరుద్ధమని అన్నారు.

**అక్రమ నిర్మాణాలపై నిర్లక్ష్యం:**

శంకర్‌పల్లి మున్సిపాలిటీ పరిధిలోని సింగాపురం, బుల్కాపురం వార్డుల్లో అక్రమ నిర్మాణాలు విచ్చలవిడిగా జరుగుతున్నాయని, ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా కమిషనర్ పట్టించుకోవడం లేదని ఆరోపించారు. అనుమతులు లేకుండా వెలిస్తున్న భవనాల వల్ల మున్సిపాలిటీ ఆదాయానికి గండి పడుతోందని, అధికారుల నిర్లక్ష్యం వల్లే ఈ పరిస్థితి నెలకొందని విమర్శించారు.

**చర్యలు తీసుకోవాలి**

మున్సిపాలిటీలో జరుగుతున్న అక్రమ కట్టడాలపై వెంటనే విచారణ జరిపి, బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకోవాలని, అక్రమ నిర్మాణాలను అడ్డుకోవాలని ఆమె డిమాండ్ చేశారు. ఈ విషయంపై జిల్లా కలెక్టర్, ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తానని తెలిపారు.



# స్వర్ణగిరి లక్ష్మీనరసింహుడి సన్నిధిలో ఆధ్యాత్మిక వైభవం

## శ్రావణ శుక్రవారం ప్రత్యేక పూజలు.. సామూహిక కుంకుమార్చనతో భక్తుల సందడి



**అబ్దుల్లాపూర్‌మెట్, సెప్టెంబర్ 11 (ప్రజాజ్యోతి):** గౌరెల్లి గ్రామంలోని శ్రీశ్రీశ్రీ స్వయంభు స్వర్ణగిరి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రావణమాసం చివరి శుక్రవారం సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. శ్రీ లక్ష్మీదేవి హోమం, సామూహిక కుంకుమార్చన తదితర కార్యక్రమాలతో ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. ఉదయం నుంచే పెద్ద సంఖ్యలో భక్తులు ఆలయానికి చేరుకుని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. వేద పండితుల మంత్రోచ్ఛరణల మధ్య నిర్వహించిన పూజా కార్యక్రమాలు భక్తులను ఆధ్యాత్మికానందంలో ముంచెత్తాయి.ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ నెల్లూరి రాజు మాట్లాడుతూ.. గౌరెల్లి గ్రామంలో కొలువై ఉన్న స్వయంభు స్వర్ణగిరి లక్ష్మీనరసింహస్వామి క్షేత్రం ఎంతో మహిమాన్వితమైనదని అన్నారు. స్వామివారి సన్నిధిని దర్శించుకుని భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహిస్తే మనసుకు ప్రశాంతత, ఆధ్యాత్మిక చైతన్యం కలుగుతాయని పేర్కొన్నారు. లక్ష్మీనరసింహస్వామి కృపతో భక్తుల కుటుంబాల్లో సుఖసంతోషాలు, సౌభాగ్యం, ఐశ్వర్యం వెల్లివిరియాలని ఆకాంక్షించారు."స్వయంభువుగా వెలసిన స్వర్ణగిరి లక్ష్మీనరసింహస్వామి భక్తుల కొంగుబంగారమై నిలుస్తున్నారు. భక్తులు ఎలాంటి కోరికతో స్వామివారిని ప్రార్థించినా భక్తి, విశ్వాసాలతో కొలిస్తే ఆధ్యాత్మిక బలం లభిస్తుంది. ఈ క్షేత్రంలో నిర్వహించే ప్రతి పూజా కార్యక్రమం భక్తుల జీవితాల్లో శుభఫలితాలను ప్రసాదించే పవిత్రమైన సందర్భం. లక్ష్మీదేవి అనుగ్రహంతో కుటుంబాల్లో సిరిసంపదలు, సౌభాగ్యం, శాంతి నెలకొనాలని, విద్య, ఉద్యోగం, వ్యాపార రంగాల్లో అభివృద్ధి సాధించాలని స్వామివారిని ప్రార్థిస్తున్నాం" అని నెల్లూరి రాజు తెలిపారు.శ్రావణమాసం చివరి శుక్రవారం సందర్భంగా నిర్వహించిన సామూహిక కుంకుమార్చనలో మహిళా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని లక్ష్మీదేవిని భక్తిశ్రద్ధలతో ఆరాధించారు. ప్రత్యేక అలంకరణలో స్వామివారి దర్శనం భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. ఆలయ ప్రాంగణమంతా భక్తుల నామస్మరణలు, వేద మంత్రోచ్ఛరణలతో మార్మోగింది.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ వైస్ చైర్మన్ చంచల శ్రీనివాస్, డైరెక్టర్లు గ్యార దివ్యదాస్, నిరుడి రాజు, చిట్టిగారి రాజేష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# నాందార్కన్‌పేట పాఠశాలలో విద్యార్థులకు ఉచిత యూనిఫామ్‌లు పంపిణీ



**షాబాద్,సెప్టెంబర్ 11( ప్రజాజ్యోతి )** షాబాద్ మండలం నందర్కన్‌పేట గ్రామ పాఠశాలలో విద్యార్థులకు ఉచితంగా బూట్లు, యూనిఫామ్‌లను పంపిణీ చేశారు. విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలు కల్పించి, వారి విద్యాభ్యాసానికి ప్రోత్సాహం అందించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ పొన్న చైతన్య కృష్ణారెడ్డి, ఉపసర్పంచ్ దయాకర్ చారి హాజరై విద్యార్థులకు బూట్లు, యూనిఫామ్‌లను అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ముచ్చటించి,చదువుపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు.విద్యార్థుల భవిష్యత్తే గ్రామ అభివృద్ధికి పునాది అని పేర్కొంటూ, పాఠశాలలో విద్యార్థులకు అవసరమైన సౌకర్యాల కల్పనకు తమ వంతు సహకారం ఎల్లప్పుడూ అందిస్తామని సర్పంచ్, ఉపసర్పంచ్ తెలిపారు.విద్యార్థులకు ఉచిత బూట్లు, యూనిఫామ్‌లు అందడంతో పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు ఆనందం వ్యక్తం చేశారు.కార్యక్రమంలో వార్డు సభ్యులు, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# కేటీఆర్, హరీష్ రావులను కలిసిన పట్నం అవినాష్ రెడ్డి

**చందనవెల్లి మాజీ సర్పంచ్ కోలన్ ప్రభాకర్ రెడ్డి జన్మదినం సందర్భంగా మర్యాదపూర్వక భేటీ**



**షాబాద్, సెప్టెంబర్ 11( ప్రజాజ్యోతి )** బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీష్ రావులను షాబాద్ మాజీ జడ్పీటీసీ పట్నం అవినాష్ రెడ్డి శుక్రవారం హైదరాబాద్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. చందనవెల్లి గ్రామ మాజీ సర్పంచ్ కోలన్ ప్రభాకర్ రెడ్డి జన్మదినం సందర్భంగా పట్నం అవినాష్ రెడ్డి ఆధ్వర్యంలో కోలన్ ప్రభాకర్ రెడ్డి కేటీఆర్, హరీష్ రావులను కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పలువురు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో గుడి మల్కాపూర్ మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కృష్ణ గౌడ్, ప్రభాకర్, బాలరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ నిర్బంధాలను తీవ్రంగా ఖండిస్తున్నాం

**సిఐటియు మండల కన్వీనర్ చందు నాయక్**
**ఆశా వర్కర్లను అరెస్టు చేసిన పోలీసులు**



**యాచారం, సెప్టెంబరు 11 (ప్రజాజ్యోతి):** పోలీసులు ఆశా వర్కర్లను ఎలాంటి కారణం లేకుండా అకారణంగా అరెస్టు చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారని సీఐటీయూ మండల కన్వీనర్ చందు నాయక్ ఆరోపించారు. ఆశ వర్కర్లు, సీఐటీయూ ధర్నా చేపట్టకపోయినా అరెస్టు చేయడం అక్రమ నిర్బంధానికి నిదర్శనమన్నారు. ధర్నాకు ఎవరు పిలుపునిచ్చారు అన్న విషయం తెలుసుకోకుండా కూడా పోలీసులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. పోలీసుల వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టాలన్నారు. అరెస్టులను నియంత్రించకుండా ప్రభుత్వం చోద్యం చూస్తోందని విమర్శించారు. ఆశా వర్కర్ల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం విఫలమైందని, అక్రమ అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. అరెస్ట్ అయిన వారిలో పలువురు ఆశా వర్కర్లు ఉన్నారు.

# పూల్ సింగ్ తండా గ్రామపంచాయతీలో నూతన రేషన్ కార్డుల పంపిణీ



**తలకొండపల్లి,సెప్టెంబర్ 11 (ప్రజాజ్యోతి):** తలకొండపల్లి మండలంలోని పూల్ సింగ్ తండా గ్రామపంచాయతీ కార్యాలయంలో శుక్రవారం నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.గ్రామ సర్పంచ్ పాత్లావత్ శ్రీనివాస నాయక్ మరియు పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.ప్రభుత్వం ప్రవేశపెట్టిన పౌరసరఫరాల డిజిటలైజేషన్ లో భాగంగా అర్హులైన కుటుంబాలకు నూతన స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ...అనర్హులను తొలగించి అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు,రేషన్ బియ్యం పారదర్శకంగా,సకాలంలో అందేలా చర్యలు తీసుకుంటున్నామని గ్రామపంచాయతీ తరపున పూర్తి సహకారం అందిస్తామని సర్పంచ్ తెలిపారు.

# పసుపు నీళ్ళతో శుద్ధి చేసిన బిఆర్ఎస్ పార్టీ నాయకురాలు పావని గౌడ్ మరియు బిఆర్ఎస్ పార్టీ నాయకులపై కఠిన చర్యలు తీసుకోవాలి

- ఇలా దళితులను అవమానించడం బిఆర్ఎస్ పార్టీ నాయకులను అలవాటుగా మారింది
- దళిత బిఆర్ఎస్ మాజీ మంత్రులు, మీడియా లు ఎందుకు స్పందించరు
- దొరల గడిలో బందీ అయిన బిఆర్ఎస్ దళిత నాయకులు
- కాంగ్రెస్ పార్టీ నియోజక వర్గ ఎస్సి సెల్ చైర్మన్ కర్రోళ్ల సురేందర్




**కొత్తూరు సెప్టెంబర్ 11 (ప్రజా జ్యోతి)** దళితులు నడిచిన నేల మలినం అయ్యిందని పసుపు నీళ్ళతో శుద్ధి చేసిన పార్టీ నాయకులపై కఠిన చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ నియోజక వర్గ ఎస్సి సెల్ చైర్మన్ కర్రోళ్ల సురేందర్ ఆధ్వర్యంలో కొత్తూరు పోలీస్‌స్టేషన్లో కొత్తూరు మండలం కాంగ్రెస్ పార్టీ ఎస్సి సెల్ అధ్యక్షులు పెంటనోళ్ల ఆంజనేయులు తో పాటు మాజీ సర్పంచ్ జెనిగ జగన్, అక్కివెనిగూడ రాజు,జెనిగ శివ,కసిగణి అనిల్,దయాకర్, దశరథ్,బాలరాజు కలిసి స్థానిక సిఐ నాగార్జున రెడ్డిని కలిసి పిర్యాదు చేశారు.ఈ సందర్భంగా కర్రోళ్ల సురేందర్ మాట్లాడుతూ..ఇలా అవమానించడం బిఆర్ఎస్ పార్టీ నాయకులకు అలవాటు గా మారిందని అని, దొరల గడిలో బందీ అయిన బిఆర్ఎస్ దళిత మాజీ మంత్రులు, మీడియా లు ఈ ఘటనపై స్పందించకపోవడం సిగ్గుచేటు అని అన్నారు.బిఆర్ఎస్ పార్టీలో ఉన్న దళిత నాయకులు ఆ పార్టీలో ఉండాలా వద్ద అనేది ఆలోచించుకోవాలని, ఇలాంటి వివక్షతో చూసే బిఆర్ఎస్ పార్టీ అధినేతను,ఆ పార్టీ నీ శాశ్వతంగా ఫామ్ హౌస్ కే పరిమితం చేసేవిధంగా దళితులు ఏకం కావాలని ఆయన అన్నారు.ఈ చర్యకు పాల్పడ్డ వారిపై కఠిన చర్యలను తీసుకోవాలని ప్రభుత్వానికి కోరారు. వారిపై చర్యలు తీసుకోకపోతే దళిత సంఘాలతో కలిసి పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామని తెలిపారు.

# రాష్ట్రస్థాయి జిజ్ఞాస స్టూడెంట్ స్టడీ ప్రాజెక్ట్‌లో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఉప్పల్ కామర్స్ విభాగానికి తృతీయ బహుమతి





**ఉప్పల్, సెప్టెంబర్ 11, ప్రజా జ్యోతి :** తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యాశాఖ ఆధ్వర్యంలో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న జిజ్ఞాస స్టూడెంట్ స్టడీ ప్రాజెక్ట్ రాష్ట్రస్థాయి పోటీలలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ఉప్పల్ వాణిజ్యశాస్త్ర (కామర్స్) విభాగం తృతీయ బహుమతిని సాధించింది.ఈ సందర్భంగా కళాశాలలో రాష్ట్రస్థాయి జిజ్ఞాస పోటీలలో బహుమతి సాధించిన విద్యార్థులు, అధ్యాపకులను అభినందిస్తూ ప్రత్యేక సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కళాశాల ప్రిన్సిపాల్ కె. విజయ్ కుమార్ మాట్లాడుతూ, ఈ విద్యా సంవత్సరంలో తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జిజ్ఞాస పరిశోధనా ప్రాజెక్ట్‌లో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఉప్పల్ నుంచి వివిధ విభాగాలకు చెందిన నాలుగు ప్రాజెక్టులు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యాయని తెలిపారు. ఫిజిక్స్, కెమిస్ట్రీ, కామర్స్ తదితర విభాగాల విద్యార్థులు రాష్ట్రస్థాయిలో తమ ప్రాజెక్టులను ప్రజెంట్ చేశారని, అందులో కామర్స్ విభాగం తృతీయ బహుమతిని సాధించడం కళాశాలకు గర్వకారణమని అన్నారు.

ఈ విజయానికి కృషి చేసిన వాణిజ్యశాస్త్ర విభాగాధిపతి డాక్టర్ సత్యనారాయణ, అధ్యాపకురాలు అనూషలను ప్రిన్సిపాల్ కళాశాల సిబ్బంది సన్మానించి అభినందించారు.

రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొన్న విద్యార్థులు రూత్ ఏంజెల్, పద్మ, వైష్ణవి, ఆదిత్య, అబ్దుల్ వాసి అనేక రోజులపాటు కృషి చేసి, ప్రాజెక్ట్‌పై శిక్షణ పొంది, రాష్ట్రస్థాయి వేదికపై సమర్థవంతంగా ప్రజెంటేషన్ ఇచ్చారని ప్రిన్సిపాల్ పేర్కొన్నారు. విద్యార్థుల పట్టుదల, అధ్యాపకుల మార్గదర్శకత్వం ఫలితంగా ఈ ప్రతిష్ఠాత్మక బహుమతి లభించిందని ఆయన అభినందించారు.కళాశాల జిజ్ఞాస కార్యక్రమం కన్వీనర్ డాక్టర్ చంద్రసాగర్ సమన్వయ కర్తగా వ్యవహరించి కార్య క్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భం గా డాక్టర్ చంద్రసాగర్ మాట్లాడుతూ, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఉప్పల్ నుంచి దాదాపు అన్ని విభాగాల విద్యార్థులు జిజ్ఞాస పోటీలలో ఉత్సాహంగా పాల్గొన్నారని తెలిపారు. వివిధ అంశాలపై విద్యార్థులు ప్రతిభ కనబరిచి నప్పటికీ, నాలుగు ప్రాజెక్టులు రాష్ట్రస్థాయికి ఎంపిక కావడం విశేషమన్నారు. వాటిలో కామర్స్ విభాగానికి తృతీయ బహుమతి లభించడం ఎంతో ఆనందంగా ఉందని పేర్కొన్నారు. వచ్చే విద్యా సంవత్సరంలో మరింత ప్రణాళికాబద్ధంగా కృషి చేసి అన్ని విభాగాలు రాష్ట్రస్థాయిలో ప్రథమ బహుమతులు సాధించేలా విద్యార్థులను ప్రోత్సహిస్తామని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.కళాశాల జిజ్ఞాస కమిటీ సభ్యులు డాక్టర్ జి. తిరుపతయ్య, విజయ్ కుమార్, డాక్టర్ సత్యనారాయణ మాట్లాడుతూ, విద్యార్థులు పరిశోధనా దృక్పథాన్ని పెంపొందించుకోవడానికి జిజ్ఞాస కార్యక్రమం ఎంతో ఉపయోగకరమని పేర్కొంటూ, బహుమతి సాధించిన విద్యార్థులు అధ్యాపకులను అభినందించారు.ఈ కార్యక్రమం లో డాక్టర్ రాజశ్రీ, డా. యమున రాణి విజయకుమార్, డాక్టర్ అంజయ్య, స్రవంతి తదితర అధ్యాపకులు, సిబ్బంది పాల్గొని విజేతలను అభినందించారు.విద్యార్థుల్లో పరిశోధనా దృక్పథాన్ని పెంపొందిస్తూ, రాష్ట్రస్థాయిలో కళాశాలకు గుర్తింపు తీసుకువచ్చిన జిజ్ఞాస బృందాన్ని కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు సిబ్బంది అభినందించారు.

# తలకొండపల్లిలో వాడి వేడిగా సర్వసభ్య సమావేశం






- సర్వసభ్య సమావేశాన్ని బైకాట్ చేసిన బిఆర్ఎస్ సర్పంచులు
- గ్రామాలలో సర్పంచులు తీర్మానం చేసిన వారికే ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలి



**తలకొండపల్లి,సెప్టెంబర్ 11 (ప్రజాజ్యోతి):** తలకొండపల్లి మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో మండల ప్రత్యేక అధికారి సందీప్ అధ్యక్షతన,ఎంపీడీఓ ఎం.సీతారామమ్మ ఆధ్వర్యంలో శుక్రవారం మండల స్థాయి సర్వసభ్య సమీక్షా సమావేశం వాడివేడిగా జరిగింది.ప్రోటోకాల్ పాటించడం లేదని ఆరోపిస్తూ బీఆర్ఎస్ కి చెందిన సర్పంచులు సమావేశాన్ని బైకాట్ చేశారు.సభలో ఉన్న సభ్యులతో అధికారులు తమ శాఖలకు చెందిన పద్దులను చదివి సభ దృష్టికి తీసుకువచ్చారు.మండల అభివృద్ధికి సంబంధించిన 16 ప్రధాన ఎజెండా అంశాలపై చర్చించారు. వ్యవసాయం, విద్య,వైద్యం,పశుసంవర్ధక, విద్యుత్, ఆర్‌డబ్ల్యూఎస్,పంచాయతీ రాజ్,ఐసీడీఎస్ మరియు ఐకేపీ,కేజీబీవీ తదితర శాఖల పనితీరును అధికారులు సమీక్షించారు. వివిధ గ్రామాల సర్పంచులు తమ గ్రామాల్లోని రోడ్లు, డ్రైనేజీ,తాగునీరు,విద్యుత్ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. అంతకుముందు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకంలో గ్రామ సర్పంచులు,గ్రామ పంచాయతీ తీర్మానం చేసిన లబ్ధిదారులకే ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలని కోరుతూ తలకొండపల్లి మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు కటికెల శేఖర్ యాదవ్ ఆధ్వర్యంలో ఆయా గ్రామాల సర్పంచులందరూ కలిసి ఎంపీడీఓ సీతారామమ్మకు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా శేఖర్ యాదవ్ మాట్లాడుతూ..ఇందిరమ్మ కమిటీ అధ్యక్షులుగా సర్పంచులు ఉంటారు కాబట్టి వారు పంపిన లబ్ధిదారుల పేర్లను ఆమోదించాలని,ప్రతిపక్ష పార్టీలకు చెందిన సర్పంచులకు కూడా ఇళ్ల కేటాయింపులో ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు.ఈ సమావేశంలో డిప్యూటీ తహసిల్దార్ రాజశేఖర్ రెడ్డి,ఏఓ రేణుక చక్రవర్తిని,ఏపిఓ కృష్ణయ్య,ఎంఈఓ చాంప్లా నాయక్,ఏపీఎం రామస్వామి,ఆరోగ్యశాఖ అధికారి డా.స్నేహ,పశుసంవర్ధక శాఖ డా.శంకర్,ఏఈ విజయ్ కుమార్,ఆర్‌డబ్ల్యూఎస్ ప్రణీత్,చంద్ర మోహన్,పంచాయతీ రాజ్ పరమేశ్,ఐసీడీఎస్ సూపర్వైజర్ బాలామణి,వెల్ఫేర్ మరియు కేజీబీవీ రేణుక,ఎంపీఓ లక్పతి నాయక్ మరియు వివిధ గ్రామాల సర్పంచులు వట్టెల నిర్మల శ్రీశైలం యాదవ్,వీరేశలింగం,బి .చంద్రశేఖర్,కొర్ర శిరీష,గుల్ల సుధాకర్,వానరాశి రాములమ్మ,పుష్పమ్మ,సొల్లు రంగమ్మ,ఇమ్మడి మహేష్,కడారి శేఖర్,రమేష్, శ్రీనివాస్ నాయక్,దాసరి మల్లేష్,మెరిగే భారతమ్మ గోపాల్,కళ్యాణ్, తదితర సర్పంచులు,పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# ఆర్యవైశ్య మహాసభ భూమి పూజ జయప్రదం చేయాలి

- మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు శ్రీనివాస్ గుప్తా
- ఈనెల 13న ఆర్యవైశ్య మహాసభ భూమి పూజ



**యాచారం, సెప్టెంబరు 11 (ప్రజాజ్యోతి):** ఆర్యవైశ్య మహాసభ భూమి పూజ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు వీరబొమ్మల శ్రీనివాస్ గుప్తా కోరారు. మండల కేంద్రంలో భూమి పూజ సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈనెల 13న ఉప్పల్ భాగయత్ లో ఆర్యవైశ్య మహాసభ భూమి పూజ జరగనుందని చెప్పారు. రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు అమరావతి లక్ష్మీనారాయణ గుప్త ఆధ్వర్యంలో ఈ సభ జరగనుందని సభా కార్యక్రమానికి సీఎం రేవంత్ రెడ్డి హాజరుకానున్నట్లు చెప్పారు. మండలంలోని ఆర్యవైశ్య సంఘ సభ్యులు, నాయకులు అధిక సంఖ్యలో తరలివచ్చి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా మీడియా కమిటీ చైర్మన్ ప్రొద్దుటూరి రవీందర్ గుప్తా, మండల ప్రధాన కార్యదర్శి పోలిశెట్టి సత్యనారాయణ గుప్త, కోశాధికారి ఆలంపల్లి యాదగిరి గుప్తా, నాయకులు ప్రొద్దుటూరి సురేందర్ గుప్త, విషంశెట్టి సంతోష్ గుప్త, నాళ్ల మురళీ కృష్ణ గుప్త, యాదగిరి గుప్త, సోమ లింగం గుప్త, గుద్దేటి ప్రవీణ్ గుప్త తదితరులు పాల్గొన్నారు.

# నేడే గణేష్ పీస్ కమిటీ సమావేశం

- నిర్వాహకులు సకాలంలో హాజరు కావాలి సీఐ లక్ష్మీరెడ్డి



**షాబాద్,సెప్టెంబర్ 11 ( ప్రజాజ్యోతి )** వినాయక చవితి ఉత్సవాల నేపథ్యంలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో గణేష్ పీస్ కమిటీ సమావేశాన్ని నిర్వహించనున్నట్లు షాబాద్ పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్ఓ శుక్రవారం తెలిపారు.నేడు ఉదయం 11 గంటలకు షాబాద్‌లోని స్టార్ ఫంక్షన్ హాల్‌లో సమావేశం నిర్వహించనున్నారు. షాబాద్ మండలంలోని అన్ని గ్రామాలకు చెందిన వినాయక విగ్రహాల నిర్వాహకులు, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, సౌండ్ సిస్టమ్ నిర్వాహకులు, విలేకరులు తప్పనిసరిగా సమావేశానికి హాజరు కావాలని పోలీసులు సూచించారు. వినాయక ఉత్సవాల సందర్భంగా శాంతిభద్రతల పరిరక్షణ, భద్రతా ఏర్పాట్లు, పోలీస్ శాఖ సూచనలు, సౌండ్ సిస్టమ్ వినియోగానికి సంబంధించిన నిబంధనలు తదితర అంశాలపై సమావేశంలో అవగాహన కల్పించనున్నారు. కావున సంబంధిత నిర్వాహకులు, కమిటీ సభ్యులు సమయానికి హాజరై సమావేశాన్ని విజయవంతం చేయాలన్నారు.

# మట్టి ప్రతిమలతో పర్యావరణానికి మేలు

- హెచ్ఎం ఉదయశ్రీ
- ప్రతి ఒక్కరూ మట్టి ప్రతిమలనే ప్రతిష్టించుకోవాలి
- నైపుణ్యాలతో ప్రతిమల తయారీ అభినందనీయం



**యాచారం, సెప్టెంబర్ 11 (ప్రజాజ్యోతి):** విద్యార్థుల మెరుగైన నైపుణ్యాలకు అనుగుణంగా గణపతి మట్టి ప్రతిమలను రూపొందించడం అభినందనీయమని హెచ్ఎం ఉదయశ్రీ అన్నారు. శుక్రవారం మేడిపల్లి జెడ్పీ హైస్కూల్లో విద్యార్థులంతా సామూహికంగా కలిసి మట్టి గణపతులను రూపొందించారు. విద్యార్థులే స్వయంగా తయారు చేసిన మట్టి గణపతుల విగ్రహాలు పాఠశాలలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ ఏడాది మట్టి గణపతులనే పూజించాలన్న పాఠశాల విద్యార్థుల ఆకాంక్షలకు అనుగుణంగా ప్రతి ఒక్కరూ మట్టి గణపతులను ప్రతిష్టించుకొని పూజించాలని ఉదయశ్రీ విజ్ఞప్తి చేశారు. రసాయన విగ్రహాలు పర్యావరణానికి ఆటంకంగా నిలుస్తాయని మట్టి గణపతుల విగ్రహాలతోనే పర్యావరణానికి మేలు చేకూరుతుందన్నారు. ప్రకృతిని కాపాడుకోవడంతోపాటు పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ ముందుండాలని కోరారు. అనంతరం ప్రతిమలను తయారు చేసిన విద్యార్థులందరినీ ప్రశంసిస్తూ బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో పలువురు టీచర్లు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఓటర్ల హియరింగ్ ఈనెల 12, 13 తేదీ వరకు ఉంటుంది..

### మున్సిపల్ కమిషనర్ యోగేష్..



**శంకర్ పల్లి: సెప్టెంబర్ 11( ప్రజాజ్యోతి)** శంకర్ పల్లి మున్సిపాలిటీకి సంబంధించిన ఎస్ ఐ ఆర్ కు సంబంధించి రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాలకు మేరకు ముసాయిదా ఓటర్ల జాబితాలో వ్యత్యాసాలు ఉన్నవారికి నోటీసులు జారీ చేసిన ఓటర్లకు ఈనెల 12, 13 తేదీలలో అనేవార్య కారణాలవల్ల హియరింగ్ రానివారు ఈ రెండు తేదీలలో స్పెషల్ క్యాంపియన్కు వచ్చి ఓటర్లు తమ పేర్లను నమోదు చేసుకోవాలని శంకర్ పల్లి మున్సిపల్ కమిషనర్ యోగేష్ తెలిపారు. ఈ రెండు తేదీలలో కౌన్సిలర్లు కూడా పాల్గొంటారని చెప్పారు. మిగిలిన ఓటర్లు అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఓటర్లు సంబంధిత ధ్రువపత్రాలు వెంట తీసుకొని రావాలని తెలిపారు. కొత్త ఓటు కొరకు ఫారం 6, సవరణల కొరకు ఫారం 7,8 సమర్పించాలని ప్రకటనలో కోరారు.

## చౌదర్ పల్లి గ్రామానికి నిధులు మంజూరు చేయాలని ఎంపీ మల్లు రవికి వినతి



**తలకొండపల్లి,సెప్టెంబర్ 11 (ప్రజాజ్యోతి):** తలకొండపల్లి మండలంలోని చౌదర్ పల్లి గ్రామ అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించాలని కోరుతూ గ్రామ సర్పంచ్ మెరిగే భారతమ్మ గోపాల్,ఉప సర్పంచ్ తడిసిన జ్యోతి ప్రదీప్ రెడ్డిలు శుక్రవారం హైదరాబాదులోని నాగర్ కర్నూల్ ఎంపీ డాక్టర్ మల్లు రవిని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా గ్రామంలో నెలకొన్న సమస్యలను ఎంపీ దృష్టికి తీసుకెళ్లారు.గ్రామంలో మిగిలిన సీసీ రోడ్లు,డ్రైనేజీ వ్యవస్థ,తదితర గ్రామ అభివృద్ధి వంటి మౌలిక సదుపాయాల కోసం ఎంపీ ల్యాడ్స్ నిధుల నుండి ప్రత్యేకంగా నిధులు మంజూరు చేయాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ పార్లమెంట్ ఇంచార్జ్ మధుసూదన్ రెడ్డి,రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు గూడూరు శ్రీనివాస్ రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నరసింహ ముదిరాజ్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీరామ్ రెడ్డి,దొడ్డు మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.ద

## ముందస్తు అరెస్టులకు భయపడేది లేదు

### విద్యార్థులు, నిరుద్యోగుల సమస్యలపై పోరాటం ఆపేది లేదు

### బీఆర్ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోనాపురం శశిపాల్




**చేవెళ్ల, సెప్టెంబర్ 11(ప్రజా జ్యోతి):** ముందస్తు అరెస్టులు, అక్రమ నిర్బంధాలతో తమను భయపెట్టలేరని బీఆర్ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోనాపురం శశిపాల్ అన్నారు. విద్యార్థులు, నిరుద్యోగుల సమస్యలపై ప్రశ్నించే గొంతుకలను అణచివేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం పోలీసులను అడ్డుపెట్టుకుని ముందస్తు అరెస్టులకు పాల్పడుతోందని ఆరోపించారు. శుక్రవారం తెల్లవారుజామున 5 గంటలకే చేవెళ్ల పోలీసులు తనను ముందస్తుగా అదుపులోకి తీసుకుని నిర్బంధించారని శశిపాల్ తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నివాసం ముట్టడిస్తారనే భయంతోనే తనను పోలీసులు అదుపులోకి తీసుకున్నారని పేర్కొన్నారు. ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండా తెల్లవారుజామునే నిర్బంధించడం ప్రభుత్వ భయానికి నిదర్శనమన్నారు. అరెస్టులు, నిర్బంధాలతో ఉద్యమాలను అడ్డుకోలేరని స్పష్టం చేశారు. విద్యార్థులు, నిరుద్యోగుల సమస్యల పరిష్కారం కోసం తమ పోరాటం కొనసాగుతుందని, ప్రభుత్వ తీరుపై మరింత గట్టిగా ప్రశ్నిస్తామని శశిపాల్ అన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత



**తలకొండపల్లి,సెప్టెంబర్ 11 (ప్రజాజ్యోతి):** తలకొండపల్లి మండల కేంద్రానికి చెందిన నూకం నరసింహ అకస్మాత్తుగా మరణించారు. విషయం తెలుసుకున్న ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ అధినేత,మిషన్ భగీరథ మాజీ వైస్ ప్రెసిడెంట్ ఉప్పల వెంకటేష్ మృతుని కుటుంబానికి ప్రగాఢ సంతాపం తెలియజేశారు.శుక్రవారం బాధిత కుటుంబానికి రూ.3000 ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచుల సంఘం అధ్యక్షులు, స్థానిక సర్పంచ్ కటికెల శేఖర్ యాదవ్,మాజీ సర్పంచ్ లలితజ్యోతయ్య,వార్డు సభ్యులు వెంకటేష్ యాదవ్,కనుక వెంకటయ్య,తుమ్మ నరసింహ, దశరథం, రవికుమార్, పద్మ, శ్రీశైలం,కుమార్,నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## ఆపదలో ఉన్నవారికి అండగా నిలుస్తున్న కంటెస్టెంట్ సర్పంచ్ కాగుల కుమార్ యాదవ్



**తలకొండపల్లి,సెప్టెంబర్ 11 (ప్రజాజ్యోతి):** మానవత్వానికి మారుపేరుగా నిలుస్తూ చుక్కపూర్ గ్రామానికి చెందిన ప్రజలకు సేవలు అందిస్తూ కంటెస్టెంట్ సర్పంచ్ కాగుల కుమార్ యాదవ్ ఆదర్శంగా నిలుస్తున్నారు.తలకొండపల్లి మండలంలోని చుక్కాపూర్ గ్రామానికి చెందిన కర్రోలి దశరథ కష్టంలో ఉన్నాడని తెలియగానే,ఏ పార్టీ,ఏ రాజకీయం చూడకుండా మానవత్వంతో ముందుకు వచ్చి తన వంతు సహాయంగా రూ.5,000 ఆర్థిక సహాయాన్ని శుక్రవారం అందించారు.గత స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేసి ఓడిపోయినా,ఎప్పుడూ ఊరిని వదలలేదని,ఎల్లప్పుడూ గ్రామ ప్రజలకు అందుబాటులో ఉంటానని ఆయన కొనియాడారు.కష్టమని తెలిసిన మరుక్షణం పలకరించి,ధైర్యం చెప్పి,ఆర్థికంగా అండగా నిలబడడం ఒక పెద్దన్నకు ఉండే లక్షణమని స్థానిక యువత తెలిపింది.

## పింఛన్లకు అర్హులైన వారు ఈనెల 15 తేదీ వరకు దరఖాస్తు చేసుకోవాలి..

### శంకర్ పల్లి మున్సిపల్ కమిషనర్ యోగేష్..



**శంకర్ పల్లి: సెప్టెంబర్ 11( ప్రజా జ్యోతి )** అర్హులైన వారికి పెన్షన్లు మంజూరు చేయుటకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని శంకర్ పల్లి మున్సిపల్ కమిషనర్ యోగేష్ ఒక ప్రకటనలో గురువారం తెలిపారు. ఒంటరి మహిళ, వితంతువులు, వికలాంగులు, గీతా కార్మికులు, చేనేత కార్మికులు, బోదకాలు రోగులు, తల సేమియా వ్యాధితో బాధపడేవారు పెన్షన్లకై శంకర్ పల్లి మున్సిపల్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని కోరారు. పెన్షన్లు స్వీకరించుటకు చివరి తేదీ ఈనెల 15వ వరకు ఉంటుందని తెలిపారు. పెన్షన్లకై దరఖాస్తులు వేసుకొని వారు ఎవరైనా పట్టణ ప్రజలు ఉంటే ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కమిషనర్ ప్రకటనలో కోరారు.

## శంకర్ పల్లి మండలం రావులపల్లి జెడ్ పి హెచ్ ఎస్ పాఠశాలలో విద్యార్థులకు సాక్స్ ల పంపిణీ..



**శంకర్ పల్లి: సెప్టెంబర్ 11( ప్రజా జ్యోతి )** శంకర్ పల్లి మండలం రావులపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు శుక్రవారం విద్య శాఖ ద్వారా వచ్చిన సాక్స్ లను పాఠశాల ప్రధానోపాధ్యాయులు జయసింహా రెడ్డి, ఉపాధ్యాయులు విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ ప్రభుత్వం విద్యార్థులకు అన్ని రకాల సౌకర్యాలను కల్పిస్తున్నదని అన్నారు. అందుకు అనుగుణంగా విద్యార్థులు బాగా చదువుకొని వృద్ధిలోకి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సుజాత, చంద్రశేఖర్ రెడ్డి, ప్రశాంతి, మోహన్ రెడ్డి, ఆనందం, రేష్మ బేగం, చంద్రకళ విద్యార్థులు పాల్గొన్నారు.

## 20 ఏళ్ల డ్రైనేజీ కష్టాలకు మోక్షం

### రూ.10 కోట్లతో 900 ఎంఎం యూజీడీ ట్రంక్‌లైన్ పనులకు శ్రీకారం



**అబ్దుల్లాపూర్ మెట్టు సెప్టెంబర్ 11 (ప్రజాజ్యోతి):** మల్కాజ్‌గిరి మున్సిపల్ కార్పొరేషన్ ఎల్‌బీనగర్ జోన్ నాగోల్ సర్కిల్ పరిధిలోని 52వ డివిజన్ పెద్ద అంబర్‌పేట్‌లో తట్టిఅన్నారం, మర్పల్లి ప్రజలు గత 20--25 ఏళ్లుగా ఎదుర్కొంటున్న డ్రైనేజీ సమస్యకు పరిష్కారం లభించనుందని పెద్ద అంబర్‌పేట్ మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ సిద్దెంకి కృష్ణారెడ్డి తెలిపారు.ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి సహకారంతో సుమారు రూ.10 కోట్ల వ్యయంతో 900 ఎంఎం డయా యూజీడీ ట్రంక్‌లైన్ ఏర్పాటు పనులకు శుక్రవారం మర్పల్లి గ్రామంలో శ్రీకారం చుట్టినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ పనులు పూర్తయితే తట్టిఅన్నారం, మర్పల్లి ప్రాంతాల ప్రజలకు దీర్ఘకాలంగా ఉన్న డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని తెలిపారు.పనుల ప్రారంభ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు రాజు,చిరంజీవి, మాజీ కౌన్సిలర్లు వేణుగోపాల్‌రెడ్డి, గోవర్ధన్‌గౌడ్, మల్లెపాక మల్లేష్, పాశం దామోదర్, గంట లక్ష్మణ్‌తో పాటు కాంగ్రెస్ నాయకులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.డివిజన్ ప్రజల చిరకాల సమస్యను పరిష్కరించేందుకు సహకరిస్తున్న ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డికి ప్రజల తరఫున ప్రత్యేక ధన్యవాదాలు అని సిద్దెంకి కృష్ణారెడ్డి తెలిపారు.

## ఎల్లమ్మ తల్లి ఆలయ నిర్మాణానికి స్థలం కేటాయించాలని వినతి



**తలకొండపల్లి,సెప్టెంబర్ 11 (ప్రజాజ్యోతి):** మాదిగల కుల దైవమైన శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి ఆలయ నిర్మాణానికి తలకొండపల్లి గ్రామంలో స్థలం కేటాయించాలని కోరుతూ గ్రామానికి చెందిన మాదిగ కులస్తులు గ్రామ సర్పంచ్ కటికెల శేఖర్ యాదవ్ కు శుక్రవారం వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...గ్రామంలో ఎల్లమ్మ తల్లి ఆలయం లేకపోవడంతో పూజా కార్యక్రమాలు నిర్వహించుకోవడానికి ఇబ్బందులు పడుతున్నామని,తమ చిరకాల కోరిక అయిన ఆలయ నిర్మాణానికి గ్రామపంచాయతీ పరిధిలో అనువైన ప్రభుత్వ స్థలాన్ని కేటాయించాలని విజ్ఞప్తి చేశారు.దీనిపై సర్పంచ్ కటికెల శేఖర్ యాదవ్ సానుకూలంగా స్పందిస్తూ,వారి విజ్ఞప్తిని పరిశీలించి గ్రామపంచాయతీ పాలకవర్గంతో చర్చించి తగిన స్థలం కేటాయించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లలిత జ్యోతయ్య,మాజీ ఉప సర్పంచ్ యాదయ్య,వార్డు సభ్యులు పోతుగంటి కుమార్, వెంకటేష్ యాదవ్,మల్లీశ్వరి జంగయ్య ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు శ్రీకాంత్, పెరుమల్ల రమేష్,పోతుగంటి మల్లేష్, నారాయణ, చెన్నయ్య, రాంచంద్రయ్య, సాలయ్య, రాములు, రమేష్, జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## శంకర్ పల్లి లోని శ్రీ ఐరా ఆసుపత్రిని సందర్శించిన డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ రాధిక..



**శంకర్ పల్లి: సెప్టెంబర్ 11( ప్రజా జ్యోతి )** గురువారం శంకర్ పల్లి పట్టణంలోని శ్రీ ఐరా ఆసుపత్రిలో వైద్యం వికటించి ఓ వ్యక్తి మృతి చెందారు. కాగా ఆసుపత్రిలో వైద్యం వికటించిందని ఫిర్యాదుకు సంబంధించి డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ రాధిక శుక్రవారం శ్రీ ఐరా ఆసుపత్రిని సందర్శించి విచారణ నిర్వహించారు. విచారణలో భాగంగా సంబంధిత రికార్డులు, వైద్య వివరాలు, ఇతర అంశాలను పరిశీలించారు. విచారణలో వెల్లడైన అంశాల ఆధారంగా నివేదికను సిద్ధం చేసి తదుపరి చర్యలు నిమిత్తం సంబంధిత ఉన్నతాధికారికి సమర్పిస్తామని డి ఎం హెచ్ ఓ తెలిపారు. ఈ విచారణలో స్థానిక ఆసుపత్రి డాక్టర్ రేవతి రెడ్డి పాల్గొన్నారు.

## శంకర్ పల్లి మండలం మోకిలా గ్రామంలో ఫిరంగినాలపై అక్రమ కట్టడాలను పరిశీలించిన ఇరిగేషన్ డీఈ జలంధర్..





**శంకర్ పల్లి: సెప్టెంబర్ 11( ప్రజా జ్యోతి)** శంకర్ పల్లి మండలంలోని మోకిలా లో ఇరిగేషన్ డి ఈ జలంధర్ ఫిరంగినాలతోపాటు గ్రామంలో నీరు ప్రవహించే నాలాలను గురువారం పరిశీలించారు,పిరంగి నాలా పై అక్రమ నిర్మాణాలు చేపడితే చర్యలు తప్పవని హెచ్చరించారు. అలాగే కొండకల్ రోడ్ లో నూతనంగా నిర్మిస్తున్న టెక్నో పోలీస్ యాజమాన్యం నీరు పారె నాలాను ఆక్రమించి, అక్కడ నుండి నీరు వెళ్ళడానికి వీలు లేకుండా అపార్ట్మెంట్ నిర్మాణంలో భారీ లోతగా గుంత త్రవ్వి అందులో నీరు వెళ్లకుండా నిర్మాణం చెప్పాడుతున్నారని, అలాగే హైదరాబాద్ మెయిన్ రోడ్ లో కల్వర్ట్ ను మూసి వేసి అక్కడ వైన్స్ తో పాటు వివిధ నిర్మాణాలను ఇరగెషన్ డి ఈ పరిశీలించారు, బ్లుఫిన్ దగ్గర పెద్ద కాంక్రిట్ నాలా కట్టడంతో అక్కడ మొత్తం కాంక్రిట్ జంగల్ మారడంతో చుట్టూ పక్కల రైతుల బోర్ లలో నీళ్లు రావడం లేదని గ్రామస్తులు ఇరిగేషన్ అధికారికి విన్నవించారు,అలాగే నాలా పై అక్రమ నిర్మాణాలను పరిశీలించారు, ఈ నిర్మాణాలను రెవిన్యూ రిపోర్ట్ చేసి అనుమతులు లేకుండా అక్రమ నిర్మాణాలు ఉంటే తొలగిస్తామని డి ఈ తెలిపారు. ఈకార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చిట్టెంపల్లి శేఖర్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గౌండ్ర సత్యం, వార్డ్ సభ్యులు అజాం,ఇరిగేషన్ ఏ ఈ,ఇరిగేషన్ వర్క్ ఇన్స్పెక్టర్ లింగం తదితరులు ఉన్నారు.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana.
Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com

# ప్రజా ఆరోగ్యమే ప్రథమ లక్ష్యం: ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి







**ఐదు మండలాల్లో 5 ఉచిత కంటి వైద్య శిబిరాలు విజయవంతం**

**కడ్తాల్‌లో ప్రారంభమైన సుంకిరెడ్డి 6వ మెగా ఉచిత కంటి వైద్య శిబిరం**

**తలకొండపల్లి/కడ్తాల్,సెప్టెంబర్ 11 (ప్రజాజ్యోతి):** కల్వకుర్తి నియోజకవర్గంలోని పేద,మధ్యతరగతి ప్రజలకు మెరుగైన కంటి వైద్య సేవలను ఉచితంగా అందించాలనే లక్ష్యంతో ఐక్యత ఫౌండేషన్ చైర్మన్,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు టాస్క్ సిఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో 6వ మెగా ఉచిత కంటి వైద్య శిబిరం శుక్రవారం కడ్తాల్‌లో ఘనంగా ప్రారంభమైంది.కడ్తాల్ పట్టణంలోని ఎం.బి.ఎ గార్డెన్‌లో శంకర నేత్రాలయ,చెన్నైకి చెందిన ప్రముఖ కంటి వైద్య నిపుణులచే ఈ శిబిరాన్ని నిర్వహిస్తున్నారు.ఈ ఉచిత కంటి వైద్య శిబిరాన్ని శుక్రవారం 600 మందికి పైగా సందర్శన చెయ్యగా,350 మందికి పైగా ఉచిత కంటి పరీక్షలు నిర్వహించారు.అలాగే 180 మందికి పైగా ఉచిత కంటి అద్దాల పంపిణీతో పాటు 30 మంది కంటి శుక్లాల ఆపరేషన్లకు ఎంపికయ్యారు.ఈ ఉచిత కంటి వైద్య శిబిరానికి ముఖ్య అతిథులుగా హాజరైన నాయకులు మాట్లాడుతూ....పేద కుటుంబాలు ఆర్థిక ఇబ్బందులతో కంటి వైద్యం చేయించుకోలేకపోతున్నారని,అలాంటి వారికి ఈ ఉచిత సేవలు అభినందనీయంగా నిలుస్తాయని అన్నారు.ఒక ప్రాంతానికే పరిమితం కాకుండా నియోజకవర్గం మొత్తం శిబిరాలు నిర్వహించడం ఆయన సేవా దృక్పథానికి నిదర్శనమని కొనియాడారు.పేద ప్రజల్లో వెలుగులు నింపుతున్న సుంకిరెడ్డి సేవలు ప్రజలు ఎల్లప్పుడూ చిరకాలంగా గుర్తుపెట్టుకుంటారని వారు కొనియాడారు.అనంతరం ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు టాస్క్ సిఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ...కల్వకుర్తి నియోజకవర్గంలో ఖరీదైన కంటి వైద్యం ఉచితంగా అందాలనేదే తమ అంతిమ లక్ష్యమని అన్నారు.వెల్దండ మండలం నుంచి ప్రారంభమైన ఈ ప్రయాణం ఆమనగల్, కల్వకుర్తి, మాడుగుల తలకొండపల్లి మండలాల్లో విజయవంతంగా పూర్తి చేసుకుని ఇప్పుడు కడ్తాల్ కు చేరిందని గుర్తు చేశారు.ఇప్పటివరకు ఐదు మండలాల్లో 19,200 మందికి పైగా కంటి పరీక్షలు,722 మందికి ఉచిత శస్త్రచికిత్సలు,13,075 మందికి కంటి అద్దాలు అందించామన్నారు. ప్రజా ఆరోగ్యం కోసం ఐక్యత ఫౌండేషన్ ద్వారా మరిన్ని సేవా కార్యక్రమాలు చేస్తాం" అని అన్నారు.ఈ శిబిరంలో సెప్టెంబర్ 11 నుండి 16 వరకు ఉచిత కంటి పరీక్షలు,సెప్టెంబర్ 15 నుండి 19 వరకు ఉచిత శస్త్రచికిత్సలు నిర్వహిస్తారని నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో స్టేట్ ఫైనాన్స్ కమిషన్ మెంబర్ ఆసిఫ్ అలీ,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గూడూరు భాస్కర్ రెడ్డి,కడ్తాల్ సర్పంచ్ బిక్షపతి,మాజీ సర్పంచ్ ఎల్.ఎన్ రెడ్డి,వివిధ గ్రామాల సర్పంచులు తెజురాం,బిక్యా నాయక్, చిట్టి రమేష్,గోపి నాయక్, రమేష్, సీనియర్ నాయకులు చందోజీ,అప్పం శ్రీను,రవీంద్ర రెడ్డి,కంబళ్ళ పరమేష్ ,వెంకటేష్, జహంగీర్ బాబా,లక్ష్మీ నారాయణ,శంకర్, వీరేష్, యువజన నాయకులు బోసు రవి,జలీల్, విష్ణు, మల్లేష్, నగేష్,ఐక్యత ఫౌండేషన్ ప్రతినిధులు రఘు,లింగం, మల్లేష్, మల్లేష్ నాయక్,శంకర నేత్రాలయ వైద్యులు,సిబ్బంది పాల్గొన్నారు.

# భూముల రీ సర్వేకు అందరూ సహకరించాలి

**చిట్టిఘనాపూర్ గ్రామ ప్రజలతో ప్రత్యేక సమీక్ష**

**భూ భారతి భూ సర్వేతో శాశ్వత పరిష్కారం**

**జిల్లా అదనపు కలెక్టర్ వెంకటాచారి**

**జిల్లా సర్వే అధికారి మధుసూదన్**





**తాండూరు సెప్టెంబర్ 11 ప్రజా జ్యోతి :-** వికారాబాద్ జిల్లా తాండూరు మండలం చిట్టి ఘనాపూర్ గ్రామంలో రైతులతో ప్రత్యేక సమీక్ష సమావేశాన్ని గ్రామ సర్పంచ్ పటేల్ విజయ్ కుమార్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ వెంకటాచారి, జిల్లా సర్వే అధికారి మధుసూదన్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నో తరాలుగా భూ సమస్యలతో ఇబ్బందులు పడుతున్న రైతులు, ప్రజలకు భూముల రీ సర్వే తో శాశ్వత పరిష్కారం కానున్నాయని చెప్పారు. గ్రామంలో మొత్తం 816 ఎకరాల విస్తీర్ణం భూమి ఉండగా అందులో 98 సర్వే నంబర్లు ఉన్నట్లు గుర్తించామని చెప్పారు. సర్వే నెంబరు వారిగా గుర్తించి హద్దులు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ రీ సర్వే చేయడంతో భూ తగాదాలకు చెక్ పెట్టడంతోపాటు శాశ్విత పరిష్కారం లభిస్తుందని స్పష్టం చేశారు. ఇట్టి రీ సర్వే లో స్థానిక మండల సర్వేయర్ తో పాటు జిల్లా సర్వే అధికారులు స్థానిక తహసీల్దార్, రెవెన్యూ ఇన్స్పెక్టర్,జిపిఓ, దరిద్ర శాఖల అధికారుల నేతృత్వంలో భూముల సర్వే కార్యక్రమం నిర్వహించనున్నట్లు చెప్పారు. ఇట్టి రీ సర్వే కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు రాజకీయాలకు అతీతంగా గ్రామానికి చెందిన రైతులు ప్రజలు అందరూ సహకరించాలని కోరారు. భూభారతి భూ సర్వే చేసే సమయంలో ముందుగానే చాటింపు వేసి ప్రజలందరినీ అప్రమత్తంగా ఉండేటట్లు ప్రణాళిక సిద్ధం చేస్తామని సూచించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ వడ్ శ్రీనివాస్, మాజీ ఎంపీపీ శరణు బసప్ప, పలు గ్రామాల సర్పంచులు రాజ్ కుమార్, నారాయణ, స్థానిక నాయకులు ప్రభాకర్ రెడ్డి, రెవెన్యూ అధికారులు, పంచాయతీ కార్యదర్శి అమరేశ్వరి, స్థానిక రైతులు తదితరులు ఉన్నారు.

# లక్నపూర్ రోడ్డు పనులు వెంటనే ప్రారంభించాలి: కొప్పుల మహేష్ రెడ్డి

**రోడ్డు దుస్థితితో ప్రజల ప్రాణాలు ప్రమాదంలో -- పనులు చేపట్టకపోతే గ్రామాల తరపున ఆందోళనకు సిద్ధం**





**పరిగి, సెప్టెంబర్ 11 (ప్రజాజ్యోతి):** లక్నపూర్ రోడ్డు నిర్మాణ పనులను తక్షణమే ప్రారంభించాలని పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డిని మిట్టకోడూరు, చిగురల్‌పల్లి, లక్నపూర్, గోవిందపూర్, కిష్టమ్మగుడి తండా గ్రామాలతో పాటు పరిగి మున్సిపాలిటీ 8వ వార్డు ప్రజలు కలిసి విజ్ఞప్తి చేశారు. రోడ్డు దుస్థితి కారణంగా తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని, ప్రజల ప్రాణాలు ప్రమాదంలో పడుతున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి మాట్లాడుతూ, లక్నపూర్ రోడ్డు పనులు వెంటనే ప్రారంభించకపోతే గ్రామాల తరపున చేపట్టే ధర్నా కార్యక్రమంలో తాను కూడా పాల్గొంటానని హామీ ఇచ్చారు. ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొస్తానని తెలిపారు. గ్రామస్థులు మాట్లాడుతూ, రెండు సంవత్సరాల క్రితం శిలాఫలకం ఏర్పాటు చేసి ఘనంగా పనులకు శ్రీకారం చుట్టినా ఇప్పటివరకు రోడ్డు నిర్మాణం ప్రారంభం కాలేదని ఆరోపించారు. భారీ హంగులతో ప్రకటించిన పనులు శిలాఫలకానికే పరిమితమయ్యాయని విమర్శించారు. రోడ్డు సరిగా లేకపోవడంతో ప్రయాణికులు, గ్రామస్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ప్రమాదాల కారణంగా ప్రాణనష్టం జరుగుతున్నా ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. లక్నపూర్ రోడ్డు పనులను త్వరితగతిన పూర్తి చేసి పరిగి--లక్నపూర్ మార్గంలోని గ్రామాల ప్రజల ప్రాణాలను కాపాడాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ప్రవీణ్ రెడ్డి, కౌన్సిలర్ జాక్ రవికుమార్ అలాగే మిట్టకోడూరు, చిగురల్‌పల్లి, లక్నపూర్, గోవిందపూర్ బీఆర్ఎస్ నాయకులు ప్రజాప్రతినిధుల తోపాటు కిష్టమ్మగుడి పరిగి మున్సిపల్ పరిధిలోని 8 వ వార్డు వాసులు తదితరులు పాల్గొన్నారు.

# అడవుల రక్షణలో అమరవీరుల త్యాగం చిరస్మరణీయం

**- వికారాబాద్ జిల్లా అటవీ కార్యాలయంలో ఘనంగా అమరవీరుల దినోత్సవం**

**వికారాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 11 (ప్రజా జ్యోతి):** అటవీ సంపద, వన్యప్రాణులు, ప్రకృతి పరిరక్షణ కోసం ప్రాణత్యాగం చేసిన అటవీ అమరవీరులను స్మరించుకుంటూ వికారాబాద్ జిల్లా అటవీ కార్యాలయంలో శుక్రవారం అటవీ అమరవీరుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ వారికి ఘనంగా నివాళులర్పించారు. జిల్లా అటవీ అధికారి విశాల్ బత్తుల అమరవీరులకు నివాళులర్పించి, అడవులు వన్యప్రాణుల సంరక్షణలో వారు చేసిన త్యాగాలు స్ఫూర్తిదాయకమని కొనియాడారు. అటవీ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో వికారాబాద్ ఫారెస్ట్ రేంజ్ అధికారి కె. శ్యామ్ కుమార్, డిప్యూటీ రేంజ్ అధికారి పి. నాగేశ్వర్ రావు, ధారూర్ ఫారెస్ట్ రేంజ్ అధికారి బి. రాజేందర్, కొడంగల్ ఫారెస్ట్ రేంజ్ అధికారి వి. విజయ్ కుమార్, పరిగి ఫారెస్ట్ రేంజ్ అధికారి జి. ప్రతిమతో పాటు అటవీ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.





# కొత్తపల్లి ఇంటి కాంపౌండ్‌లోనే విద్యుత్ స్తంభం..అధికారుల మౌనం!





**చౌడాపూర్ మండల్ (ప్రజా జ్యోతి)** సెప్టెంబర్ 11 : వికారాబాద్ జిల్లా చౌడాపూర్ మండల కేంద్ర పరిధిలోని కొత్తపల్లి గ్రామంలో ఇంటి కాంపౌండ్ నిర్మాణం విషయంలో విద్యుత్ స్తంభం చుట్టూ వివాదం నెలకొంది.ఇంటి కాంపౌండ్‌కు ముందుగానే కొన్ని సంవత్సరాలుగా ఉన్న విద్యుత్ స్తంభాన్ని రోడ్డుకు వదిలి నిర్మాణం చేపట్టాల్సి ఉండగా,స్తంభాన్ని కాంపౌండ్‌లోనే ఉంచి నిర్మాణ పనులు పూర్తి చేసినట్లు గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.ఇలా విద్యుత్ స్తంభం కాంపౌండ్‌లో భాగంగా మారడంతో భవిష్యత్తులో విద్యుత్ నిర్వహణ, మరమ్మతులు చేపట్టే సమయంలో ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.కొన్ని సంవత్సరాలుగా ఈ పరిస్థితి కొనసాగుతున్నప్పటికీ విద్యుత్ శాఖ అధికారులు,గ్రామ పంచాయతీ సిబ్బంది చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.ఎలాంటి అనుమతులు లేకుండా ఇలా నిర్మాణం ఎలా పూర్తయిందని వారు ప్రశ్నిస్తున్నారు.

విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యమా?

గ్రామపంచాయతీ అధికారుల నిర్లక్ష్యమా?

విద్యుత్ స్తంభాన్ని కాంపౌండ్‌లోకి తీసుకుని నిర్మాణం చేపట్టడానికి అనుమతులు ఉన్నాయా? నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణం జరిగితే ఇన్నేళ్లుగా అధికారులు ఎందుకు చర్యలు తీసుకోలేదనే ప్రశ్నలు స్థానికంగా వినిపిస్తున్నాయి.ఈ విషయంపై సంబంధిత విద్యుత్ శాఖ అధికారులు,గ్రామపంచాయతీ అధికారులు స్పందించి వాస్తవాలను వెల్లడించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# పరిగి--లక్నపూర్ రోడ్డు నిర్మాణం కోసం శాంతియుత పాదయాత్ర

**చిగురాల్‌పల్లి వద్ద పాదయాత్రను అడ్డుకున్న పోలీసులు -- సర్పంచ్ అరెస్టుపై నిరసన**





**పరిగి, సెప్టెంబర్ 11 (ప్రజాజ్యోతి):** పరిగి--లక్నపూర్ రోడ్డు నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేస్తూ వివిధ గ్రామాల ప్రజలు, రైతులు, యువకులు, బీఆర్ఎస్, సీపీఎం, బీజేపీ, సీపీఐ పార్టీల నాయకులు శుక్రవారం మిట్టకోడూరు నుంచి పరిగి వరకు శాంతియుత పాదయాత్ర చేపట్టారు. అయితే ఈ పాదయాత్రను చిగురాల్‌పల్లి గ్రామం వద్ద పరిగి పోలీసులు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ, మిట్టకోడూరు గ్రామ సర్పంచ్ మాణిక్యంను శుక్రవారం ఉదయం పోలీసులు అక్రమంగా అరెస్టు చేసి పరిగి పోలీస్ స్టేషన్‌కు తరలించారని ఆరోపించారు. ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు శాంతియుతంగా నిర్వహిస్తున్న పాదయాత్రను అడ్డుకోవడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని విమర్శించారు. పరిగి--లక్నపూర్ రోడ్డు అధ్వాన్న స్థితిలో ఉండటంతో మిట్టకోడూరు, చిగురాల్‌పల్లి, లక్నపూర్ తదితర గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. రైతులు వ్యవసాయ ఉత్పత్తులను మార్కెట్‌కు తరలించడంలో ఇబ్బందులు పడుతున్నారని, విద్యార్థులు, ఉద్యోగులు, ప్రయాణికులు నిత్యం అవస్థలు పడుతున్నారని పేర్కొన్నారు. రోడ్డు సమస్య కారణంగా తరచూ ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని, ఇప్పటికే పలువురు గాయపడటంతో పాటు ప్రాణనష్టాలు కూడా సంభవించాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి పరిగి--లక్నపూర్ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించాలని డిమాండ్ చేశారు. ప్రజల హక్కుల కోసం చేపట్టిన శాంతియుత పాదయాత్రను అడ్డుకోవడం, గ్రామ సర్పంచ్‌ను అరెస్టు చేయడం ప్రజాస్వామ్య హక్కులను కాలరాయడమేనని బీఆర్ఎస్ నాయకులు మండిపడ్డారు. రోడ్డు నిర్మాణం పూర్తయ్యే వరకు తమ పోరాటాన్ని కొనసాగిస్తామని హెచ్చరించారు.

# వెంకటేశ్వర స్వామి పూజలో పాల్గొన్న సర్పంచ్ వెంకటేష్ మహారాజ్,

**సొసైటీ వైస్ చైర్మన్ అంజయ్ ప్రసాద్**

**శ్రావణమాసం ముగింపు సందర్భంగా ప్రత్యేక పూజలు**




**బషీరాబాద్ సెప్టెంబర్ 11 ప్రజా జ్యోతి** వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండలం కొర్విచెడ్ గని గ్రామంలో శ్రావణమాసం ముగింపు సందర్భంగా శుక్రవారం శ్రీ వెంకటేశ్వర స్వామి, లక్ష్మి మాత ,పద్మావతి, పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు, భక్తిశ్రద్ధలతో కార్యక్రమాలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో బషీరాబాద్ సర్పంచ్ ఎస్. వెంకటేష్ మహారాజ్, సొసైటీ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రావణమాసం ముగింపు సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. గ్రామ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని, గ్రామంలో శాంతి, సౌభాగ్యం నెలకొనాలని స్వామివారిని ప్రార్థించినట్లు తెలిపారు. ఆలయ కమిటీ వారు వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ లక్ష్మణరావు, పూజారి రాములు, మాజీ ఎంపీటీసీ వడ్డే ఉలగప్ప, వడ్డే హనుమంతు, మహిళలు, గ్రామ పెద్దలు, భక్తులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్ పట్టివేత

పోలీసులను తప్పించుకునే ప్రయత్నంలో ట్రాక్టర్ వేగంగా నడిపినట్లు ఆరోపణలు

పోలీసులు వెంబడించి పట్టుకున్న ట్రాక్టర్ ను

డ్రైవర్ యజమానిపై కేసు నమోదు

ఎస్ఐ విఠల్

**బషీరాబాద్ సెప్టెంబర్ 11 ప్రజా జ్యోతి** అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్‌ను పట్టుకుని కేసు నమోదు చేసినట్లు బషీరాబాద్ ఎస్ఐ విఠల్ తెలిపిన వివరాల ప్రకారం.. వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండలం మైల్వార్ గ్రామానికి చెందిన తోప్పరి శ్రీకాంత్, తండ్రి కిష్టప్పకు చెందిన ట్రాక్టర్‌లో మైల్వార్ వాగు నుంచి ఇసుకను మైల్వారం గ్రామానికి తరలిస్తున్నట్లు పోలీసులకు సమాచారం అందింది. దీంతో పోలీసులు ట్రాక్టర్‌ను ఆపేందుకు ప్రయత్నించగా, డ్రైవర్ శ్రీకాంత్ తొలుత ట్రాక్టర్‌ను ఆపినట్లు చేసి అనంతరం పోలీసుల వైపు వేగంగా నడిపినట్లు ఎస్ఐ తెలిపారు. దీంతో అప్రమత్తమైన పోలీసులు పక్కకు తప్పుకోవడంతో ప్రమాదం తప్పిందన్నారు. అనంతరం డ్రైవర్ ట్రాక్టర్‌ను ఆపకుండా ముందుకు వెళ్లడంతో పోలీసులు వెంబడించి పట్టుకోవడం జరిగిందని తెలిపారు. కొంత దూరం వెళ్లిన తర్వాత డ్రైవర్ ట్రాక్టర్‌ను వదిలి పరారైనట్లు పేర్కొన్నారు. ట్రాక్టర్‌ను పోలీస్‌స్టేషన్‌కు తరలించి, ట్రాక్టర్ డ్రైవర్ పై దాని యజమాని సూర్యప్రకాష్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ విఠల్ వెల్లడించారు. పోలీసుల అధికారిక వివరాల ప్రకారం కేసు నమోదు చేసినట్లు పేర్కొనగా, ఘటనకు సంబంధించి డ్రైవర్ లేదా ట్రాక్టర్ యజమాని వాదన తెలియాల్సి ఉంది.



# ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

ఉత్తమ ఉపాధ్యాయులు మరింత బాధ్యతగా విధులు నిర్వహించాలి

ఉత్తమ ఉపాధ్యాయులకు అవార్డులు అందజేసిన తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి





**తాండూరు, సెప్టెంబర్ 11, ప్రజా జ్యోతి:** తాండూరు పట్టణంలోని తులసీ గార్డెన్స్‌లో శుక్రవారం ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తాండూరు నియోజకవర్గంలోని తాండూరు పట్టణం, తాండూరు, యాలాల, బషీరాబాద్, పెద్దేముల్ మండలాల్లోని వివిధ పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులను ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక చేయడం సంతోషకరమని తాండూరు ఎమ్మెల్యే బీఎంఆర్ మనోహర్ రెడ్డి గుర్తు చేశారు. శుక్రవారం రోజు తాండూరు పట్టణంలోని తులసి గార్డెన్లో ఏర్పాటుచేసిన సన్మాన కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని అన్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మంచి విలువలు, క్రమశిక్షణ, సామాజిక బాధ్యతలను నేర్పడంలో ఉపాధ్యాయులు కీలక పాత్ర పోషించాలని సూచించారు. ఉత్తమ ఉపాధ్యాయులుగా అవార్డులు అందుకున్న వారు మరింత బాధ్యతగా విధులు నిర్వహిస్తూ విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేయాలని ఆకాంక్షించారు. భారత మాజీ ఉపరాష్ట్రపతి, ప్రముఖ తత్వవేత్త డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకుని ప్రతి సంవత్సరం ఉపాధ్యాయ దినోత్సవాన్ని నిర్వహించుకోవడం ఆనందంగా ఉందన్నారు. ఉపాధ్యాయులందరికీ ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ నీరజ బాల్ రెడ్డి,మండల విద్యాధికారి ఇందుప్రియ, పీఆర్‌టీయూ, టీఎస్‌యూటీఎఫ్‌తో పాటు పలు ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ అగ్రనేతలతో పట్నం అవినాష్‌రెడ్డి భేటీ

**కేటీఆర్, హరీష్‌రావులను మర్యాదపూర్వకంగా కలిసిన మాజీ జడ్పీటీసీ**

**శంకర్‌పల్లి :-** బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీష్‌రావులను షాబాద్ మాజీ జడ్పీటీసీ పట్నం అవినాష్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. చందన్‌వెల్లి గ్రామ మాజీ సర్పంచ్ కోలన్ ప్రభాకర్‌రెడ్డి జన్మదినం సందర్భంగా శుక్రవారం హైదరాబాద్‌లో ఈ భేటీ జరిగింది. ఈ సందర్భంగా కోలన్ ప్రభాకర్‌రెడ్డి, పట్నం అవినాష్‌రెడ్డితో కలిసి కేటీఆర్, హరీష్‌రావులను కలసి శుభాకాంక్షలు తెలిపారు. నియోజకవర్గంలోని రాజకీయ పరిస్థితులు, ప్రజా సమస్యలు, పార్టీ బలోపేతానికి తీసుకోవాల్సిన చర్యలపై నాయకులు చర్చించినట్లు తెలిపారు. కార్యక్రమంలో గుడిమల్కాపూర్ మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కృష్ణగౌడ్, ప్రభాకర్ బాలరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులు పంట నమోదు తప్పక చేయించుకోవాలి

**పొలాల వద్ద అందుబాటులో ఉండి సరైన వివరాలు అందించాలి**

**చేవెళ్ల :-** ప్రభుత్వం నియమించిన పంట నమోదు సిబ్బంది గ్రామాల్లో రైతుల పొలాలను సందర్శించి, రైతులు సాగు చేసిన పంట, సర్వే నంబర్‌తో పాటు ఇతర వివరాలను నమోదు చేయనున్నట్లు టంగుటూరు గ్రామ వాలంటీర్ కోడి విష్ణు తెలిపారు. పంట నమోదు వివరాల ఆధారంగానే ప్రభుత్వం పంట ఉత్పత్తులను కొనుగోలు చేయనున్నందున రైతులు నమోదు ప్రక్రియపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. పంట నమోదు సిబ్బంది తమ గ్రామానికి వచ్చిన సమయంలో రైతులు తమ పొలాల వద్ద అందుబాటులో ఉండి, సాగు చేసిన పంటకు సంబంధించిన సరైన వివరాలను తెలియజేసి పంట నమోదు చేయించుకోవాలని కోరారు. పంట వివరాల నమోదులో ఎలాంటి తప్పులు లేకుండా చూసుకోవాలని సూచించారు. మరిన్ని వివరాలకు టంగుటూరు గ్రామ వాలంటీర్ కోడి విష్ణు -- 9553009613ను సంప్రదించవచ్చు.

## బీసీల హక్కుల పరిరక్షణకు తక్షణ కార్యాచరణ చేపట్టాలి:

**గుజ్జ సత్యం**

**స్థానిక సంస్థల్లో 42% రిజర్వేషన్ల అమలుకై డిమాండ్**

**బీసీ కమిషన్ ఛైర్మన్ జి. నిరంజన్‌కు వినతిపత్రం అందజేత**

**హైదరాబాద్ :** స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించడంతో పాటు, దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం తక్షణమే సమగ్ర కార్యాచరణ చేపట్టాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షుడు గుజ్జ సత్యం డిమాండ్ చేశారు. ఈ మేరకు బీసీ కమిషన్ ఛైర్మన్ జి. నిరంజన్, కమిషన్ సభ్యులు రాపోలు జయప్రకాశ్, రంగు బాలలక్ష్మిలను కలిసి ఆయన వినతిపత్రం సమర్పించారు. అనంతరం బీసీల ప్రధాన సమస్యలపై వారితో సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా గుజ్జ సత్యం మాట్లాడుతూ.. 42 శాతం రిజర్వేషన్ల అమలు ప్రక్రియలో ఎలాంటి జాప్యం జరగకూడదని స్పష్టం చేశారు. బీసీల సామాజిక, ఆర్థిక, విద్యా పరిస్థితులపై శాస్త్రీయ గణాంకాలు సేకరించేందుకు సమగ్ర కులగణన చేపట్టాలని, తద్వారా పటిష్ఠమైన సంక్షేమ విధానాలకు రూపకల్పన చేయాలని సూచించారు. విద్యార్థుల సమస్యలపై దృష్టి సారించాలి పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ నిధులను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని కోరారు. బీసీ విద్యార్థుల కోసం హాస్టళ్లలో మెరుగైన వసతులు కల్పించాలని, ఉన్నత విద్య, పోటీ పరీక్షల ఉచిత శిక్షణ, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. కార్పొరేషన్లకు నిధుల కేటాయింపు అవసరం బీసీ కార్పొరేషన్లకు తగినంత బడ్జెట్ కేటాయించి, స్వయం ఉపాధి రుణాలు, సబ్సిడీ పథకాలను పునరుద్ధరించాలని కోరారు. బీసీ యువతను పారిశ్రామికవేత్తలుగా ప్రోత్సహించేందుకు ప్రత్యేక రాయితీలు ఇవ్వాలని సూచించారు. అలాగే నాయిబ్రాహ్మణ, రజక, వడ్డెర, కుమ్మరి, కమ్మరి, మేదర, గౌడ, చేనేత తదితర సంప్రదాయ వృత్తులపై ఆధారపడిన వారికి ప్రత్యేక ఆర్థిక ప్యాకేజీలు ప్రకటించాలన్నారు. అత్యంత వెనుకబడిన వర్గాల (ఎంబీసీ) అభ్యున్నతికి ప్రత్యేక పథకాలు అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. జనాభా ప్రాతిపదికన బీసీలకు రాజకీయ, ఆర్థిక, సామాజిక రంగాల్లో న్యాయమైన ప్రాతినిధ్యం దక్కేంతవరకు తమ పోరాటం కొనసాగుతుందని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ నాయకులు జీవీఆర్, గడ్డం నరేష్, ఇందారపు సాయి కుమార్, అజయ్, అభిలాష్ తదితరులు పాల్గొన్నారు.

## వరి ధాన్యం కొనుగోలుకు సన్నాహాలు ముమ్మరం

**129 కొనుగోలు కేంద్రాల ఏర్పాటు**

**1.20 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు లక్ష్యం**

**వికారాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 11(ప్రజా జ్యోతి):** ఖరీఫ్ వానాకాలం 2026--27 సీజన్‌కు సంబంధించి వరి ధాన్యం కొనుగోలు కార్యక్రమాన్ని సజావుగా నిర్వహించేందుకు అధికారులు సన్నాహాలు ప్రారంభించారు. ఈ మేరకు శుక్రవారం జిల్లా అదనపు కలెక్టర్ కార్యాలయంలో ధాన్యం కొనుగోలుపై సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పౌరసరఫరాల సంస్థ ఆధ్వర్యంలో సుమారు 1,20,000 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేయాలని, జిల్లాలో 129 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు అధికారులు తెలిపారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కొనుగోలు ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించడం, అవసరమైన ఏర్పాట్లు ముందుగానే పూర్తి చేయడం తదితర అంశాలపై చర్చించారు. సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్‌తో పాటు జిల్లా వ్యవసాయ శాఖ అధికారి, అదనపు డీఆర్‌డీఓ, జిల్లా మార్క్‌ఫెడ్ డీఎం, జిల్లా మార్కెటింగ్ అధికారి, డీసీఎస్ఓ, డీఎం సీఎస్‌సీ తదితర అధికారులు పాల్గొన్నారు.



## వినాయక నిమజ్జనానికి పకడ్బందీ ఏర్పాట్లు

**అధికారులతో రూట్‌మ్యాప్ పరిశీలించిన ఉత్సవ కమిటీ**





**వికారాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 11(ప్రజా జ్యోతి):** పట్టణంలో జరగనున్న వినాయక నిమజ్జన కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేపడుతున్నట్లు వినాయక ఉత్సవ కమిటీ అధ్యక్షుడు మాధవరెడ్డి తెలిపారు. శుక్రవారం ఉత్సవ కమిటీ సభ్యులు, పోలీస్, మున్సిపల్, ఆర్అండ్‌బీ, విద్యుత్ శాఖల అధికారులతో కలిసి నిమజ్జన రూట్‌మ్యాప్‌ను పరిశీలించారు. నిమజ్జన మార్గంలోని రోడ్ల పరిస్థితి, విద్యుత్ వైర్లు, ఎబ్బమూరు చెరువు వద్ద నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా రోడ్లపై గుంతలను పూడ్చడం, విద్యుత్ వైర్ల సమస్యలను పరిష్కరించడం తదితర చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను కోరారు. ఈ సందర్భంగా తెలంగాణ శాసనసభ స్పీకర్, వికారాబాద్ ఎమ్మెల్యే గడ్డం ప్రసాద్ కుమార్, మున్సిపల్ చైర్‌పర్సన్ గడ్డం అనన్య నిమజ్జన కార్యక్రమానికి పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చినట్లు మాధవరెడ్డి తెలిపారు. కార్యక్రమంలో ఉత్సవ కమిటీ గౌరవ అధ్యక్షుడు చిగుళ్లపల్లి రమేష్ కుమార్, సభ్యులు శివరాజ్ అనిల్, వివేకానంద్ రెడ్డి, పట్టణ సీఐ రఘుకుమార్, మున్సిపల్ కమిషనర్ విక్రమసింహారెడ్డి, డీఈ, ఆర్అండ్‌బీ, విద్యుత్ శాఖల ఏఈలు, సిబ్బంది పాల్గొన్నారు.

# దివ్యాంగుల హక్కుల పరిరక్షణకు ఉచిత న్యాయ సేవలు

- హక్కులపై అవగాహన పెంచుకోవాలి : డీఎల్ఎస్ఏ కార్యదర్శి ఎ. రాధిక

**వికారాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 11 (ప్రజా జ్యోతి):** దివ్యాంగుల హక్కులను







పరిరక్షించడంతో పాటు వారికి అందాల్సిన ఉచిత న్యాయ సేవలు, ప్రభుత్వ సంక్షేమ పథకాలపై ప్రతి ఒక్కరికీ అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని జిల్లా న్యాయ సేవా సంస్థ కార్యదర్శి, న్యాయమూర్తి ఎ. రాధిక అన్నారు. శుక్రవారం వికారాబాద్‌లో జిల్లా న్యాయ సేవా సంస్థ ఆధ్వర్యంలో న్యాయ సేవల పథకం కింద దివ్యాంగుల హక్కులు, ఉచిత న్యాయ సహాయం, ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎ. రాధిక మాట్లాడుతూ మానసిక అనారోగ్యం, మేధో వైకల్యం కలిగిన వారితో పాటు ప్రతి దివ్యాంగుడి హక్కులను కాపాడటం సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. అర్హులైన దివ్యాంగులు ఎలాంటి భయాందోళనలకు గురికాకుండా ఉచిత న్యాయ సహాయాన్ని వినియోగించుకోవాలని సూచించారు. జిల్లా సంక్షేమ అధికారి కె. కాంతారావు మాట్లాడుతూ దివ్యాంగుల సాధికారత కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, ఆర్థిక సహాయాలు, పునరావాస సేవలను అర్హులైన లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. దివ్యాంగులకు ప్రభుత్వ శాఖలు, న్యాయ సేవా సంస్థలు సమన్వయంతో మరింత మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తున్నాయని తెలిపారు. ఈ సందర్భంగా దివ్యాంగులకు ఉచిత న్యాయ సేవలు, పరిరక్షణ చట్టాలు, హక్కుల సాధన, ఫిర్యాదుల పరిష్కార విధానం, ప్రభుత్వ సంక్షేమ పథకాలపై సమగ్ర అవగాహన కల్పించారు. కార్యక్రమంలో డిప్యూటీ లీగల్ ఎయిడ్ కౌన్సెల్ రాము, డీసీపీఓ శ్రీకాంత్, స్టేట్ జనరల్ సెక్రటరీ కావలి నర్సింహులు, భారత వికలాంగుల పోరాట సమితి అధ్యక్షుడు సుధీర్, జిల్లా వికలాంగుల హక్కుల పోరాట సమితి అధ్యక్షుడు శ్యామ్ ప్రసాద్, సీనియర్ అసిస్టెంట్ నర్సిములు, సీడీపీఓ శ్రీలత, అధికారులు, న్యాయవాదులు, దివ్యాంగుల సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## ప్రజా ప్రతినిధులుగా ట్రాన్స్ జెండర్లకు అవకాశం

స్థానిక సంస్థల్లో ట్రాన్స్‌జెండర్లకు ప్రత్యేక రిజర్వేషన్లు

అధికారికంగా ప్రకటించిన తెలంగాణ ప్రభుత్వం

మద్దతు ప్రకటించిన తాండూరు మనోహర్ రెడ్డి



**తాండూరు సెప్టెంబర్ 11 ప్రజా జ్యోతి :-** స్థానిక సంస్థల్లో ప్రాతినిధ్యం వహించేందుకు ట్రాన్స్ జెండర్లకు అవకాశం కల్పిస్తూ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుందని తాండూర్ ఎమ్మెల్యే బుయ్యన మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో ప్రతి వర్గానికీ సమాన ప్రాతినిధ్యం కల్పించాలనే లక్ష్యంతో ప్రజా ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకోవడం చాలా సంతోషకరమన్నారు. మున్సిపాలిటీలు, మున్సిపల్ కార్పొరేషన్లలో ట్రాన్స్‌జెండర్లకు కో-ఆప్షన్ సభ్యులుగా అవకాశం కల్పించేలా మున్సిపాలిటీల చట్టంలో సవరణకు ప్రభుత్వం చర్యలు చేపట్టడం సామాజిక న్యాయం దిశగా ఒక చారిత్రాత్మక ముందడుగు అని అభిప్రాయం వ్యక్తం చేశారు .ఎన్నో ఏళ్లుగా సామాజికంగా, రాజకీయంగా వెనుకబడిన ట్రాన్స్‌జెండర్లకు స్థానిక పాలనలో భాగస్వామ్యం కల్పించడం ద్వారా వారి హక్కులు, గౌరవం, సాధికారతకు మరింత బలం చేకూరనుంది. సమానత్వంసామాజిక న్యాయం సమగ్ర ప్రాతినిధ్యం అనే లక్ష్యాలతో ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతోంది. ఈ చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్న తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి హృదయపూర్వక ధన్యవాదాలు అంటు పలువులు మద్దతు తెలుపుతున్నారు.

## బాలిక పట్ల అసభ్యంగా ప్రవర్తించిన వ్యక్తిపై కేసు



**యాలాల్ సెప్టెంబర్ 11 ప్రజా జ్యోతి** బాలిక పట్ల అసభ్యంగా ప్రవర్తించిన ఓ వ్యక్తిపై కేసునమోదు చేసి రిమాండ్‌కు తరలించారు. ఈ ఘటన యాలాల పరిధిలో శుక్రవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. యాలాల పరిధిలోని ఓ గ్రామానికి చెందిన బాలిక కళాశాలకు వెళ్లే సమయంలో మారేపల్లి తాండా గ్రామానికి చెందిన పీర్యా నాయక్ (35) అనే వ్యక్తి వెంటపడుతూ సైగలు చేస్తూ బాలిక యొక్క ఫోన్ కు ఫోన్ చేయడంతో ఈ విషయాన్ని బాలిక తన కుటుంబ సభ్యులకు తెలుపగా వారు బాలిక తల్లి ఇచ్చినా ఫిర్యాదు మేరకు సదరు వ్యక్తి పై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్ హెచ్ ఓ విఠల్ రెడ్డి తెలిపారు.

## సీఎంఆర్ చెక్కు అందజేత



**బంట్వారం 11 (ప్రజా జ్యోతి):** మండల పరిధిలోని రొంపల్లి గ్రామానికి చెందిన కొల్లెల్లి రాణి భర్త వెంకటయ్య గారికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి (220000) రెండు లక్షల ఇరవై వేల రూపాయలు చెక్కును హైదరాబాద్ లో ఎంపీ పీఏ సుమన్ రెడ్డి ఎల్ఓసి అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,,, ముఖ్యమంత్రి సహాయ నిధి ఆపదలో ఉన్న పేద వారి దవఖాన ఖర్చులకు ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు, ఎల్ఓసి మంజూరు చేయించిన చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి కి లబ్ధిదారులు ధన్యవాదాలు తెలిపారు, ఈ కార్యక్రమంలో పల్లి మాజీ ఎంపీటీసీ శ్రీకాంత్ రెడ్డి,కోల్లెల్లి నర్సింలు ఉన్నారు.

# గణేష్ మండపాల నిర్వాహకులకు అవగాహన సదస్సు నిర్వహించిన హుస్నాబాద్ పోలీసులు





**సిద్దిపేట** హుస్నాబాద్ పట్టణం లో ఈ రోజు గణేష్ మండపాల నిర్వాహకులకు అవగాహన సదస్సు నిర్వహించిన హుస్నాబాద్ పోలీసులు ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ ఏ సి పి సదానందం ఆధ్వర్యంలో సి ఐ శ్రీధర్ సబ్ ఇన్స్పెక్టర్ లక్ష్మారెడ్డి కార్యక్రమం నిర్వహించారు మండపం దగ్గర భద్రత కరెంట్ సరఫరా వైర్లు వేలాడుతున్న వైర్లను తాకకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచనలు చేస్తూ మద్యం సేవించి మండపాలదగ్గర డాన్స్ చేస్తే చట్టరీత్య చర్యలు తీసుకుంటామని రాత్రి పది గంటల తర్వాత డాన్స్ చేస్తూ డి జే లు పెడుతున్నారు అలాంటివి మానుకోవాలని నిమజ్జన రోజు కూడా మద్యం సేవించి మండపాలదగ్గర డాన్స్ చేస్తూ ఉండరాదని తెలిపారు భక్తి మార్గం లో ధర్మబద్ధంగా మండపాల నిర్వహణ వుండాలనీ సినిమా పాటలు సౌండ్ తో ఇతరులకు ఇబ్బంది చేసి సంబరాలు చేయరాదని హితవు చెప్పారు

# రాష్ట్ర కాంగ్రెస్ అధికార ప్రతినిధి డాక్టర్ శ్రీనివాసరెడ్డిని సత్కరించిన





**– డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల .**

**భద్రాద్రి కొత్తగూడెం :** కొత్తగూడెం పొంగులేటి క్యాంపు కార్యాలయం లో , డీసీసీ అధ్యక్షురాలు దేవి ప్రసన్న తో కలసి ప్రెస్ మీట్‌లో పాల్గొన్న కొత్వాల . రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి డాక్టర్ మద్ది శ్రీనివాస రెడ్డి ని డీసీఎంఎస్ మాజీ చైర్మన్, రాష్ట్ర మార్కెడ్ మాజీ డైరెక్టర్, పాల్వంచ సొసైటీ అధ్యక్షులు కొత్వాల శ్రీనివాసరావు ఘనంగా సత్కరించారు. కొత్తగూడెం నియోజకవర్గ సోషల్ మీడియా ఇంచార్జిగా డాక్టర్ శ్రీనివాసరెడ్డి కొత్తగూడెం వచ్చిన సందర్భంగా విద్యానగర్‌లోని మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయంలో శుక్రవారం ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ మీడియా సమావేశంలో మద్ది శ్రీనివాసరెడ్డి , భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న తో పాటు కొత్వాల, పలువురు రాష్ట్ర, జిల్లా నాయకులు పాల్గొన్నారు. రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పై కేవలం దళితుడనే ఉద్దేశ్యంతో ఉద్దేశ్య పూర్వకంగా బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధుతో పాటు మరో ఎమ్మెల్సీ లు అనుచిత వ్యాఖ్యలు చేశారని, వారిని వెంటనే పదవి నుండి బర్తరఫ్ చేయాలన్నారు. బీఆర్ఎస్ నాయకులకు దళితులంటే ఏహ్యాభావన ఉందని, దళితులను తక్కువగా చూడటం పరిపాటి అయిందన్నారు. ఈ కార్యక్రమాల్లో పలువురు ప్రజాప్రతినిధులు, వివిధ హోదాల్లో ఉన్న కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# దొర గడీలను బద్దలు కొట్టించిన చిట్యాల ఐలమ్మ తెలంగాణ సమాజానికి స్ఫూర్తి,




**సిపిఎం పట్టణ కార్యదర్శి పి తులసీరామ్**

**భద్రాద్రి కొత్తగూడెం :** పాల్వంచ టౌన్ తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాల్లో భాగంగా స్థానిక అల్లూరు సెంటర్ పార్టీ ఆఫీసులో చిట్యాల ఐలమ్మ గారి 41వ వర్ధంతిని ఘనంగా నిర్వహించడం జరిగింది . పార్టీ టౌన్ కమిటీ సభ్యులు సీనియర్ ఏనాయకులు వింజ రాములు ఐలమ్మ గారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు అనంతరం పార్టీ టౌన్ కార్యదర్శివర్గ సభ్యురాలు సత్యవాణి అధ్యక్షతన జరిగిన సభలో టౌన్ కార్యదర్శి పి తులసీరామ్ మాట్లాడుతూ సామాన్య కుటుంబంలో జన్మించిన ఒక మట్టి మనిషి సాయుధ పోరాటం కాలంలో దొరల దుర్మార్గాలకు దౌర్జన్యాలకు వ్యతిరేకంగా నిలబడి 40 వేల ఎకరాల భూస్వామి విసునూరు రామచంద్రారెడ్డిని ఎదిరించి పోరాడిన ఐలమ్మ పోరాట స్ఫూర్తి నేటి మహిళా లోకానికి ఆదర్శమని అన్నారు ఆంధ్ర మహాసభలో పాల్గొని కమ్యూనిస్టుల నాయకత్వాన జరుగుతున్న సాయుధ పోరాటంతో ఎర్రజెండా చేతపట్టి ఉమ్మడివరంగల్ జిల్లా జనగాం తాలూకాలో దొర గడిలను బద్దలు కొట్టిన చరిత్ర ఐలమ్మదని కొనియాడారు ఆనాటి సాయుధ పోరాటంతో ఎలాంటి సంబంధం లేని ఆర్ఎస్ఎస్ బిజెపి తెలంగాణ సాయుధ పోరాటాన్ని హిందూ ముస్లింల జరిగిన పోరాటంగా చూపేందుకు ప్రయత్నిస్తుందని నిజానికి సాయుధ పోరాటంలో అనేకమంది ముస్లింలు నైజాం కి వ్యతిరేకంగా పోరాడారని నిజాం సైన్యాలు వారికి అండగా నిలిచిన దొరలు ఒకవైపు ప్రజల మాన ప్రాణాలను హరిస్తూ వారితో వెట్టి చాకిరి చేయించుకున్నారని అలాంటి వారికి వ్యతిరేకంగా సాధారణ ప్రజలను సంఘం ఎర్రజెండా నాయకత్వంలో సమీకరించి ఆయుధాలు చేత పట్టించి నిజాం సైన్యాలను దొరలను పరుగులు పెట్టించిన చరిత్ర ఐలమ్మ గారిదని వారి స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ పనిచేయాలని పాలకవర్గాల,ప్రజా వ్యతిరేక నిర్ణయాలకు వ్యతిరేకంగా సంఘటితంగా నిలబడి పోరాడాలని అదే ఐలమ్మ గారికి మనం ఇచ్చే నిజమైన నివాళి అని అన్నారు ఈ కార్యక్రమంలో టౌన్ కార్యవర్గ సభ్యులు ఎస్.కె నిరంజన్ కమిటీ సభ్యులు బి కాంతి గౌసియా మాధవి శాఖా కార్యదర్శులు యాకోబు, కవిత కుమారి తదితరులు పాల్గొన్నారు

# స్థానిక పరిశ్రమలలో స్థానికులకే ఉద్యోగ అవకాశాలకై పోరాటానికి యువత సిద్ధం కావాలి

**రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు కోట రమేష్, అనగంటి వెంకటేష్ డిమాండ్**

**చౌటుప్పల్ :** భారత ప్రజాతంత్ర యువజన సమైక్య (డీవైఎఫ్ఐ) మహాసభ చౌటుప్పల్ మండలంలోని పద్మావతి ఫంక్షన్ హాల్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక సమస్యలు, యువతకు ఉద్యోగ అవకాశాలు, ఉపాధి కల్పన తదితర అంశాలపై చర్చించారు.మహాసభలో డీవైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి గడ్డం వెంకటేష్ మాట్లాడుతూ.. యువత ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ప్రభుత్వాలు చిత్తశుద్ధితో చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. స్థానికంగా ఉన్న ఉద్యోగ, ఉపాధి అవకాశాల్లో యువతకు ప్రాధాన్యత కల్పించాలని కోరారు. నిరుద్యోగ సమస్య పరిష్కారానికి ప్రభుత్వాలు ప్రత్యేక చర్యలు చేపట్టాలని అన్నారు. స్థానిక సమస్యల పరిష్కారం కోసం యువత ఐక్యంగా ఉద్యమించాలని, ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటాలు నిర్వహించాలని డీవైఎఫ్ఐ నాయకులు పిలుపునిచ్చారు. ఈ మహాసభలో డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు పల్లె మధుకృష్ణ,కౌడి సురేష్,దయ్యాల మల్లేష్,వీణ సలీం ణ్ఖీ× మండల అధ్యక్ష కార్యదర్శులు రత్నం శ్రీకాంత్ పల్లె శివకుమార్, గండని లక్ష్మీపతి, బోదాస్ నరేష్, నత్తి నరేష్, జంగిలి సాయి, బాలెం నరేష్, బర్రె రాజు, బర్రె శశి తదితరులు పాల్గొన్నారు



# ఆయిల్‌పామ్ సాగుపై రైతులకు అవగాహన

**నారాయణపేటలో కోడంగల్ రైతుల అవగాహన పర్యటన**




**వికారాబాద్ జిల్లాప్రతినిధి, సెప్టెంబర్ 11 (ప్రజా జ్యోతి):** కోడంగల్ నియోజకవర్గ రైతులకు ఆయిల్‌పామ్ సాగుపై ప్రాయోగిక అవగాహన కల్పించేందుకు ఉద్యాన, పట్టు పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో నారాయణపేట జిల్లాలో అవగాహన పర్యటన నిర్వహించారు. జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమల అధికారి ఎం.ఏ. సత్తార్ ఆధ్వర్యంలో రైతులు నారాయణపేట జిల్లాలో ఫలదీకరణ దశలో ఉన్న ఆయిల్‌పామ్ తోటలను సందర్శించారు. ఈ సందర్భంగా రైతులు ఆయిల్‌పామ్ తోటల నిర్వహణ, సంరక్షణ, ఫలదీకరణ దశలో చేపట్టాల్సిన యాజమాన్య పద్ధతులను ప్రత్యక్షంగా పరిశీలించారు. తోటల సంరక్షణ బాధ్యతలు నిర్వహిస్తున్న సిబ్బందితో రైతులు నేరుగా మాట్లాడి పంట సాగు, నిర్వహణకు సంబంధించిన పలు అంశాలను తెలుసుకున్నారు. ఆయిల్‌పామ్ సాగుతో కలిగే ప్రయోజనాలు, దీర్ఘకాలికంగా తోటలను సమర్థవంతంగా నిర్వహించాల్సిన విధానాలపై అధికారులు రైతులకు అవగాహన కల్పించారు. తోటలను ప్రత్యక్షంగా పరిశీలించడం ద్వారా ఆయిల్‌పామ్ సాగుపై తమకు మరింత స్పష్టత వచ్చిందని రైతులు తెలిపారు. రైతులు ఉత్సాహంగా పాల్గొనడంతో అవగాహన పర్యటన విజయవంతంగా ముగిసింది.

# శ్రీ పాంబండ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో అమావాస్య సందర్భంగా ప్రత్యేక పూజలు ఆలయ కమిటీ చైర్మన్ మైపాల్ రెడ్డి



**కుల్కచర్ల మండలం (ప్రజా జ్యోతి )**సెప్టెంబర్ 11 కుల్కచర్ల మండల కేంద్రం బండవెల్లిచెర్ల గ్రామంలో వెలిసిన ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైనటువంటి శ్రీరామలింగేశ్వర స్వామి దేవాలయంలో శ్రావణమాసం అమావాస్య సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు ఇందులో భాగంగా స్వామివారికి రుద్ర హోమం గణపతి పూజ నిర్వహించారు అనంతరం అన్నప్రసాదం కార్యక్రమం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో సభ్యులు చైర్మన్ మహిపాల్ రెడ్డి పిఏసిఎస్ చైర్మన్ భీమ్ రెడ్డి పంతులు పాండు శర్మ ఏఎంసీ చైర్మన్ పిఎస్ ఆంజనేయులు పరిగి మున్సిపల్ చైర్మన్ రజిత వెంకటేష్ అయ్యప్ప స్వామి ఆలయ ధర్మకర్త శ్రీనివాస్ గుప్తా అలే కమిటీ ఈవో బాల నరసయ్య ఆలయ ధర్మకర్తలు నర్సింలు అంజయ్య ప్రభాకర్ కొత్త లక్ష్మి పూజలు మరియు వివిధ గ్రామాల సర్పంచులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు

# గణేష్ ఉత్సవాలకు ఆన్‌లైన్ ఇంటిమేషన్ తప్పనిసరి

**భద్రత, బందోబస్తు కోసం ముందస్తు సమాచారం ఇవ్వాలి**

**జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా**



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 11 (ప్రజా జ్యోతి):** వికారాబాద్ జిల్లాలో గణేష్ ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ముందస్తు భద్రతా ఏర్పాట్లు చేపడుతున్నట్లు జిల్లా ఎస్పీ శ్రీమతి స్నేహ మెహ్రా, ఐపీఎస్ తెలిపారు. వినాయక విగ్రహాల ఏర్పాటు, ఉత్సవాలు, నిమజ్జన కార్యక్రమాల సందర్భంగా అవసరమైన భద్రత, బందోబస్తు మరియు ఇతర పోలీస్ ఏర్పాట్లను సమర్థవంతంగా ప్రణాళిక చేసేందుకు ప్రతి గణేష్ ఉత్సవ నిర్వాహకుడు ఆన్‌లైన్ ఇంటిమేషన్ నమోదు చేయాలని ఎస్పీ సూచించారు. ఆన్‌లైన్ ఇంటిమేషన్ కోసం తెలంగాణ పోలీస్ పోర్టల్ ద్వారా వివరాలను నమోదు చేసుకోవాలని తెలిపారు. ఆన్‌లైన్ ఇంటిమేషన్ పోర్టల్:

దరఖాస్తు పూర్తి చేసే విధానానికి సంబంధించిన డెమో వీడియోను వీక్షించి, అందులో సూచించిన విధంగా తమ వినాయక విగ్రహానికి సంబంధించిన వివరాలను నమోదు చేయాలని పోలీస్ శాఖ విజ్ఞప్తి చేసింది. "మీ సమాచారం – మా ముందస్తు ప్రణాళిక – మీ ఉత్సవాలకు మరింత భద్రత" అనే ఉద్దేశంతో ఈ ప్రక్రియను చేపడుతున్నట్లు ఎస్పీ పేర్కొన్నారు.

# రోడ్డు ఇరుకుగా ఉన్నందుకే ప్రమాదం!

**జెసిబి సహాయంతో రోడ్డుకి ఇరువైపులా చదును చేయిస్తున్న కాంగ్రెస్ నాయకుడు**



**తాండూరు సెప్టెంబర్ 11 ప్రజా జ్యోతి :–** తాండూర్ మండలం అంతారం గ్రామ సమీపంలోని బైపాస్ రోడ్డు వద్ద రోడ్డు ఇరుకుగా మారడంతో ఓ ప్రమాదం చోటు చేసుకోవడం అందులో ఓ విద్యార్థి మృతి చెందడం మరో ఇద్దరు తీవ్రంగా గాయపడడం బాధాకరమైన విషయమని తాండూర్ నియోజకవర్గ ఏ బ్లాక్ ఇంచార్జి లొంకా నర్సింలు ఆవేదన వ్యక్తుపరిచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాండూరు మండలం అంతారం బైపాస్ రోడ్డు క్రాసింగ్ వద్ద రోడ్డు ఇరుకుగా మారడంతో కూర రోడ్డు ప్రమాదం జరిగిందని గుర్తు చేశారు. ఇలాంటి ప్రమాదాలు మరల పునరావృతం కాకుండా ఉండేందుకు తన సొంత డబ్బులు ఖర్చు చేసి జేసిబి సహాయంతో రోడ్డుకు ఇరువైపులా చదును చేయించి వాహనాల రాకపోకలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఉండేందుకు గాను చేయించడం జరిగిందన్నారు.